ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd. A-309.

ఆంధ్రభూమి చందారేట్లు

| | పోస్టుద్వారా | స్థానికంగా |
|---|---|---|
| సంవత్సరానికి | రు. 28–00 | రు. 23–00 |
| అర సంవత్సరానికి | రు. 15–00 | రు. 12–50 |
| మూడు నెలలకు | రు. 8–00 | రు. 6–20 |

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110698

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

| | |
|---|---|
| క్యాబినెట్ 99 అం॥ వరకు కాలం అం॥ 18 | 4–00 |
| కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు | „ 3–00 |
| కంపెనీలు టెండర్లు, కోర్టు నోటీసులు | „ 6–00 |
| కంపెనీ అర్థవార్షికపద్దులు | „ 4–00 |

సంపుటి 3: సంచిక 316 * సికిందరాబాద్ 21-8-1963 బుధవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

# బొంబాయిలో పౌర జీవితం సంపూర్ణంగా స్తంభన

## నిర్బంధ పొదుపు పథకం, ధరల పెరుగుదల పట్ల నిరసనగా 7 లక్షల సిబ్బంది సమ్మె

## మిల్లులు, దుకాణాలు, హోటళ్లు, స్కూళ్లు బంద్

### మొత్తంమీద నగరమంతటా ప్రశాంత వాతావరణం: రక్షణ నిబంధనల క్రింద 100 మందికిపైగా అరెస్టు

బొంబాయి ఆగస్టు 20 (పి.టి.ఐ.యు.ఎన్.ఐ.)

"బొంబాయి బంద్" అన్న నినాదంతో మజ్దూర్ సంఘర్ష సమితి పిలుపుపై నేడు జరిగిన ఒక రోజు సానుభూతి సమ్మె వల్ల పారిశ్రామిక ప్రాంతాలలో నౌకా రేవులలో పనులు పూర్తిగా స్తంభించిపోవడమేగాక నగర జీవితంలోని ఇతర రంగాలలో మామూలు పనులు కూడా తలక్రిందులైనాయి.

పోలిస్టు, పి.ఎస్.పి, జన సంఘ పార్టీల సమష్టి ఆధ్వర్యంలో పనిచేస్తున్న బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి పిలుపు మేరకు నగరంలోని కార్మికులు, గుమాస్తా సిబ్బంది సమారు [illegible] అంతలకు పైగా నేటి సమ్మెలో పాల్గొన్నారు.

దుకాణాలు, హోటళ్ళు, పెక్కు పరిశ్రమలు మూతపడ్డాయి. వ్యాపార సంస్థలు, ఫ్యాక్టరీలు, వర్క్‌షాపులు, 61 చెక్స్టైల్ మిల్లులలో మూడు వంతుల మిల్లులు, 80 నిల్కు, ఉన్ని మిల్లులన్నీ నేడు మొదటి షిఫ్టు కార్మికులు పనిలోకి రాకపోవడంవల్ల మూసివేయబడి ఉన్నాయి.

బ్యాంకులలో 75 శాతం సిబ్బంది గైర్‌హాజరైనారు. ఇతర వాణిజ్య సంస్థలలో చాలా కొద్దిమంది మాత్రమే పనిలోకి వచ్చారు.

### వంద మంది అరెస్టు

నేటి మధ్యాహ్నానికల్లా వివిధ ప్రాంతాలలో సుమారు వందమంది అరెస్టు అయినట్టు పోలీసులు చెప్పారు.

మిల్లుల ప్రాంతాలలో ఒక చోట,

(మిగతా 6వ పేజీలో)

### ముఖ్యమంత్రి ప్రకటన

మున్సిపల్ కార్మికుల న్యాయ విరుద్ధమైన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం తల ఒగ్గబోదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. యస్. కన్నమ్‌వార్ నేడు స్పష్టీకరించారు. సమ్మెకు అలాతల ఒగ్గడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం అడుగంటగలదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొనక పోతే ఈ క్లిష్ట పరిస్థితి రాష్ట్రమంతటికీ వ్యాపించేదనీ బొంబాయిలో జీవితానికి భద్రతే లేకుండాపోయేదనీ శ్రీ కన్నమ్‌వార్ అన్నారు.

మున్సిపల్ కార్మికుల న్యాయకుడు స్వాభిమాన్ పేరిటులైమొ డిగా వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారనీ కార్మికుల కోర్కెలను పరిశీలించగలమని ప్రభుత్వం తెలిపినప్పటికి వారు పెడచెవి పెట్టారనీ ముఖ్యమంత్రి అన్నారు. కార్మికులనట్లా సానుభూతి చూపవలదని శ్రీ కన్నమ్‌వార్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

### బస్సులో ప్రేలుడు: 15 మందికి గాయాలు

బొంబాయి, ఆగస్టు 20 (పి.టి.ఐ.)

నగరంలో నడుస్తున్న ఒక సింగిల్ డెక్ బస్సులో నేడు సాయింత్రం సంభవించిన ప్రేలుడు ఫలితంగా 15 మంది గాయపడినట్టు తెలుస్తున్నది.

సెంట్రల్ బొంబాయిలోని లేండి బజార్ ప్రాంతంలో నడుస్తున్న ఈబస్సు బాగా దెబ్బతినింది. బొంబాయి ఎలెక్ట్రిక్ సప్లై, రవాణా సంస్థకు చెందిన పనివారంతా సమ్మెలో పాల్గొన్నందున ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చేసేందుకై అధికారులు నడుపుతున్న కొద్దిపాటి బస్సులలో ఇది ఒకటి.

బస్సు డ్రైవరు, కండక్టరు ఒక హోమ్‌గార్డుతో సహా ఆరుగురికి తీవ్రమైన గాయాలు తగిలినందున వారిని ఆస్పత్రిలో చేర్చారు. కండక్టరు పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు తెలుస్తోంది. గాయాలు తగిలిన ఇతరులకు ప్రథమచికిత్స చేశారు.

ఈ ప్రేలుడుకు కారణాలు తెలియలేదు. కండక్టరు ఒక పిటు పై కూర్చోగా ఈ ప్రేలుడు సంభవించి ఉండాలని ఆస్పత్రి అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

### సానుభూతి చిహ్నంగా నగరంలో కార్మికుల ఊరేగింపు

హైదరాబాదు, ఆగస్టు 20 (పి. టి. ఐ.)

బొంబాయిలో మున్సిపల్ కార్మికులు, తదితరులుకొనసాగిస్తున్న సమ్మెకు బలపరుస్తూ సోషలిస్టు పార్టీ నికింద్రాబాదులో కార్మికుల ఊరేగింపును ఏర్పాటు చేసింది. ఊరేగింపు అనంతరం ఒక సభ ఏర్పాటు చేయబడింది, బొంబాయిలో ట్రేడ్ యూనియన్ నాయకులను విచక్షణ లేకుండా అక్రమంగా అరెస్టు చేస్తున్నందుకు నిరసిస్తూ తీర్మానం చేశారు

ట్రేడ్ యూనియన్ నాయకులను వెంటనే విడుదల చేసి, కార్మికులన్యాయ సమ్మతమైన కోరికలను మన్నించవలసిందిగా ఈ తీర్మానంలో మహారాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బికనోయిన నగరవీధులు

బొంబాయి ఆగస్టు 20 (పి టి ఐ)

అతి కోలాహలంగా ఉండే బొంబాయి నగరంలోని పారిశ్రామిక ప్రాంతాలలో ఏ కొలది రోజు కూడా లేని విధంగా నేడు ప్రశాంతత అలుముకొనింది

టిరుకాణాలు పాన్—బీడీ షాపులతో సహా కొలాది చిన్నచిన్న దుకాణాలను మూసివేసారు బొంబాయి బంద్ నినాదాన్ని అనుసరించి కార్మికులు పనులకు హాజరు కానందువల్ల మిల్లులు, ఫ్యాక్టరీలు వర్క్‌షాపులను మూసివేయడం జరిగింది

కార్మిక వర్గాలు నివసించే ప్రాంతాలలో నేడు ఉదయం పర్యటించి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించగా సమ్మె హర్తాల్ ఫలితంగా పౌర జీవనం దాదాపు స్తంభించి పోయినటు తోచింది సాధారణ సమ్మె సందర్భాలలోనూ మామూలుగా ఉండే ఆందోళన నివారణలు చేయడం ఊరేగింపులు జరపడం మొదలైనవి సాగుతున్న చిహ్నాలు కనపించలేదు

అయిదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదనీ ఊరేగింపులు జరపరాదని నగర పోలీసులు నిషేధాజ్ఞలు జారీ చేసారు. ఈ ఉత్తరువును ఉల్లంఘించినట్టు మధ్యాహ్నం 8 గంటల వరకు వార్తలు యేవీ అందలేదు.

వీధులలో జనసంచారం తగ్గిపోయింది శకటాలలో ప్రయాణంచేసే వారి సంఖ్య చాలా కొద్దిగా ఉంది "బెస్టు" సంస్థ కొన్ని రూట్లలో మాత్రమే పరిమిత సంఖ్యలో బస్సులను నడుపుతున్నది. టాక్సీ డ్రైవర్లు కూడా సమ్మె చేస్తున్నారు. ట్రాములు, ట్రాలీబస్సులు కూడా నడవడం లేదు

పాఠశాలలను నేడు మూసివేసిన కారణంగా, పిల్లలు సంతోషంగా ఖాళీ స్థలాలలో ఆడుకొంటున్నారు.

రేవు కార్మికులు సమ్మెచేస్తున్న ఫలితంగా హార్బర్ సేల్ నరుకు డిపోలవద్ద కార్యకలాపాలలో మాంద్యం ప్రవేశించింది. (డైవర్లు సమ్మెచేసిన కారణంగా. ఈ డిపోలవద్ద లారీలు వరుసలుగా నిలిచి ఉన్నాయి

కార్మిక వాడలలో అక్కడక్కడ కొన్నిటి దుకాణాలు పాన్ బీడీషాపులు తలుపులు పగం తెరచారు. నగరం దక్షిణ ప్రాంతంలోని క్రాఫర్డ్ మార్కెట్ తెరచే ఉన్నప్పటికీ, మార్కెట్ పరిసరాలలోని రోడ్లపై దుకాణాలు మూసివేసి ఉన్నాయి.

వాణిజ్య సంస్థల కేంద్రాలైన కొలాబా, ఫోర్ట్ ప్రాంతాలు నిద్రపోతున్నాయి. కొలవురోజులలో సైతం రోడ్లపై వస్తువులు అమ్ముకునేవారు నేడు మచ్చుకైనా ఒక్కరు కనుపించలేదు

సముద్ర మధ్యంలో ఆగిన నౌకలకు తీరానికి రాకపోకల సౌకర్యాలు కల్పించేలాంచీలు నడిపేవారు సమ్మెచేసారు. నౌకలలోని వారు అవసర పదార్థాలు కొనుక్కొనేందుకై తీరానికి రావడానికై ప్రత్యేక లాంచీ సర్వీస్‌ను అధికారులు ఏర్పాటు చేసారు.

నగరంలో హోటళ్ళలో అధికభాగం నేడు మూతపడటంతో సెంట్రల్ రైల్వే కాంటీన్‌లు కిక్కిరిసిపోయాయి.

ప్రభుత్వ బస్సులను హోమ్‌గార్డ్ సిబ్బంది నేడు నడిపారు.

ఆఫీసులకు వెళ్ళడంలోకి ఇంటికి వెళ్ళడానికి కొందరు ఉద్యోగులు నేడు ట్రక్కులలో పయనించారు

ఆఫీసులలో పని చేసే ఉద్యోగులకు మధ్యాహ్న భోజనం చేరియర్లు కొనిపోయే వారు కూడా సమ్మెలో చేరారు

సాయంత్రం పత్రికలలో సమ్మె వార్తలను చదవాలనే ఆతృతతో గుమిగూడిన వారితో పత్రికల మ్మెదుకాణాలు కిక్కిరిసి పోయాయి

బొంబాయిలో మున్సిపల్ కార్మికులు సాగిస్తున్న సమ్మె కారణంగా ఉత్తర బొంబాయిలోని భారతి ప్రాంతంలో పారవేయ బడిన ఎముకలు, పేగులు మొదలైన వాటిపై హెలికాప్టర్ సహాయంతో ప్రత్యేక డిడిటి ని చల్లిస్తున్నారు వీటిని అక్కడ నుండి తొలగించేవరకు ఈ ఏర్పాటు కొనసాగిస్తారని తెలుస్తున్నది.

బొంబాయి సమ్మెను పురస్కరించుకుని నిన్న అర్ధరాత్రినుండి నేటి ఉదయం వరకు నగరంలోని వివిధ ప్రాంతాలలో 172 మందిని పోలీసులు అరెస్టు చేసారు.

## లోక్‌సభలో వాయిదాతీర్మానం

### సభనుండి సోషలిస్టు సభ్యుని తొలగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

తమ స్థలంలో కూర్చోవాలని మాట్లాడవద్దని ఎన్నిసార్లు ఆదేశించినప్పటికీ వినక "పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను" లేవదీయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నందుకు గాను మణిరామ్ బాగ్రి అనే సోషలిస్టు సభ్యుని డిప్యూటీ స్పీకర్ శ్రీ కృపమూర్తిరావు నేడు లోక్ సభనుండి బయటికి పంపివేశారు.

దానితో కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్యుద్ధం ప్రారంభమైనది. బొంబాయి పరిస్థితిపై చర్చకు గాను ప్రతిపక్ష సభ్యులు తెచ్చినవాయిదా తీర్మానంపై పరిశీలన సందర్భంలో ఈ గొడవ జరిగింది డిప్యూటీ స్పీకర్ తమ నిర్ణయాన్ని రెండు గంటలవరకు వాయిదా వేశారు.

ఆ తర్వాత కూడా శ్రీ బాగ్రి మాట్లాడుతూనే ఉన్నందున పదే పదే సభా కార్యక్రమానికి అంతరాయం కలిగిస్తున్నారని అంటూ ఆయనను సభనుండి వెళ్లిపోవలసినదిగా డిప్యూటి

(మిగతా 2వ పేజీలో)

## నెహ్రూ ఆరోపణలు కేవలం అభూత కల్పనలు

### సరిహద్దు పరిస్థితిపై పెకింగ్ విదేశాంగ శాఖ ప్రకటన

టోక్యో ఆగస్టు 20

సరిహద్దులలో చైనా సేనలను కేంద్రీకరిస్తున్నదని ఇండియా చేసిన ఆరోపణను పెకింగ్ విదేశాంగ శాఖ నేడు ఖండించింది

ఇండియా ఆరోపణలు కేవలంఅభూత కల్పనలని చైనా విదేశాంగశాఖతన ప్రకటనలో పేర్కొన్నది.

ఉత్తర సరిహద్దులలో చైనా సేనల కేంద్రీకరణపై నెహ్రూ చేసిన ప్రకటనకు సమాధానంగా పెకింగ్ విదేశాంగ శాఖ ప్రకటనను చేసింది.

## నాగపూర్ సమీపంలో మసీదు కూలి 110 మంది మృతి

నాగపూర్, ఆగస్టు 20 (పి. టి. ఐ)

విదర్భలోని ఒక జిల్లా ప్రధాన కేంద్రమైన యోటిమల్ పట్టణంలో ఒక మసీదు కూలిపోయినకారణంగా సుమారు110 మంది వెంటనే చనిపోయినట్లు వందమందికి పైగా గాయపడినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. ప్రభాకరన్ తెలియజేశారు మరణించిన వారిలో చాలమంది స్త్రీలు పిల్లలు ఉన్నట్లు తెలుస్తున్నది శిథిలాల అడుగున పడిపోయిన వారిని అందరిని ఇంత వరకు (ఈ రోజు రాత్రి గం 10–30 నిల వరకు) బయటకు తీయడం జరగలేదని శ్రీ ప్రభాకరన్ ట్రంక్ టెలిఫోను లో పి టి ఐ కార్యాలయానికి తెలియజేశారు అధిక సంఖ్యలో నియోగింపబడిన పోలీసులు శిథిలాలను తొలగిస్తున్నారనీ, ఇంత వరకు సుమారు 110 మంది శవాలను బయటకు తీశారనీ, గాయపడిన వారందరూ ఆస్పత్రికి చేర్చబడుతున్నారనీ కూడా ఆయన తెలియజేశారు.

మాస్కో, ఆగస్టు 20

సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ నేడు సతీ సమేతంగా యుగోస్లావియాకువిమానంలో బయలుదేరి వెళ్ళారు.

## కృశ్చెవ్ బెల్‌గ్రేడ్ రాక

బెల్‌గ్రేడ్, ఆగస్టు 20 (ఎ.ఎఫ్.పి)

యుగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో ఆహ్వానాన్ని పురస్కరించుకుని సోవియట్ ప్రధాని కృశ్చెవ్ రెండువారాలపాటు యుగోస్లావియాలో పర్యటించడానికి నేడిక్కడికి వచ్చారు.

గతడిసెంబరులో మార్షల్ టిటో సోవియట్ యూనియన్ పర్యటించినప్పుడు సాగినచర్చలను తిరిగి ఇప్పుడు కొనసాగించగలమని శ్రీ కృశ్చెవ్ అన్నారు.

## మాస్కో ఒడంబడికపై సంతకాలు చేయడానికి ఇండోనీషియా నిర్ణయం

జకార్తా, ఆగస్టు 20

అణ్వస్త్రపరీక్షల నిషేధ ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఇండోనీషియా నిర్ణయించింది.

## ఇండోనీషియా విమాన దళ ప్రధానాధికారి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ ఆగస్టు 20

ఇండోనీషియా విమాన దళాల ప్రధానాధికారి శ్రీ ఉమర్ దని నేడు విమానంలో ఢిల్లీకి వచ్చారు. ఆయన నాలుగు రోజులపాటు భారతదేశంలో పర్యటిస్తారు.

## పైవేటు విమానాలలో మంత్రుల ప్రయాణాలపై రాజ్యసభలో ప్రశ్న

న్యూఢిల్లి ఆగస్టు 20 (పి.టి ఐ)

ప్రభుత్వానికి ఒప్పు కాని పద్ధతిలో మంత్రులు ప్రైవేటు విమానాలలో ప్రయాణం చేస్తే ఎట్టిపరిస్థితులలోనూ ఉండరాదని హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాజ్యసభలో శ్రీ దయాభాయి పటేల్ అడిగిన ప్రశ్నకుసమాధానమిచ్చారు,

రాజ్‌కోట్‌లో ఎలెక్షన్ సందర్భంలో రక్షణమంత్రి సౌరాష్ట్రకు ప్రత్యేక విమానంలో ప్రయాణం చేశారా అని శ్రీ దయాభాయిపటేల్ అడిగిన ప్రశ్నకు శ్రీశాస్త్రి పై విధంగా సమాధానం చెప్పారు,

sssssss

## పరిపాలనా సంస్కరణల పరిశీలనకు ఉన్నత స్థాయి సంఘం

### త్వరలో నెలకొల్పనున్నట్టు హోమ్ మంత్రి ప్రకటన

న్యూఢిల్లి, ఆగస్టు 20 (పి టి. ఐ)

పరిపాలనా వ్యవస్థలో సంస్కరణలు చేసే విషయాన్ని పరిశీలించే నిమిత్తం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నెలకొల్పనున్నట్టు తెలుస్తున్నది

పరిపాలనా వ్యవస్థలోను దాని విధానాలలోను సమూలమైన మార్పులు చేయవలసి ఉందని హోం శాఖకు చెందిన పార్లమెంటరీ సలహా సంఘంలో హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పినట్లు కూడా తెలుస్తున్నది.

ఒక అధికార సభ్యుని వాయకత్వం క్రింద ఏర్పడబోయే ఈ కమిషన్‌లో అనధికారులు అధికారులుకూడా సభ్యులుగా ఉంటారు

పారిశ్రామిక రంగానికి చెందిన ఒకరు గాని లేక ఇద్దరు కాని ఈ కమిషన్‌లో సభ్యులుగా ఉంటారు.

## పాకిస్తాన్, చైనాలపట్ల లొంగుబాటు విధానం

### జనసంఘ నాయకుని విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి టి ఐ)

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో నేడు రెండవ రోజున జరిగిన చర్చలో జన సంఘం నాయకుడు శ్రీ యు. యమ్ త్రివేది చైనా, పాకిస్తాన్ రెండు దేశాలపట్ల ప్రభుత్వం లొంగుబాటు వైఖరిని అవలంబిస్తున్నదని అన్నారు.

ప్రభుత్వంలో అవినీతి ఆహార విధానం వైఫల్యం, ప్రతిపక్షాలను అణచివేయడానికి రక్షణ నిబంధనల దుర్వినియోగం ప్రభుత్వంపై దాడికి శ్రీ త్రివేది ఉపయోగించిన ఇతర అయుధాలు

అంతకుముందు నిన్న అసంపూర్ణంగా ప్రసంగించిన శ్రీమతి సుభద్రాజోషి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ గాంధి అక్రమం డైరెక్టరైన అలాగే కృపలానీ అక్రమ కార్యకర్తలు పలువురి చేత ఇటీవలి అల్లరిమూకల ఉపద్రవాలలో తమ పక్షాన బలవంతంగా పని చేయించుకున్నారని అనడంతో ఆచార్య కృపలానీ తీవ్ర అభ్యంతరం తెలిపారు

బలవంతంగా ఏ తరపున ఎన్నికలలో పని చేయించుకున్నట్టు చెప్పే అక్రమ కార్యకర్తను ఒకరినైనా శ్రీమతి సుభద్రాజోషి తెగలిగినట్టయితే "ఇక్కడ వాస్తవానికి రాజీనామా ఇస్తాను" అని కృపలానీ సవాలుచేశారు

అక్రమ కార్యకర్తలు అలహాబాద్‌లో ప్రధాని నియోజకవర్గంలో కూడా పని చేశారని ప్రధాని అక్రమం ట్రస్టీలలో ఒకరని, అలా చేయడం అక్రమమే అయితే ప్రధాని నివారించి ఉండేవారే వని కృపలానీ అన్నారు.

శ్రీమతి సుభద్రాజోషి ప్రసంగ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు అనేకసార్లు పార ధ్వనాలు చేశారు శ్రీ కృపలానీ పలుసార్లు తమపై ఆమె చేసిన ఆరోపణలకువ్యక్తిగత వివరణ ఇవ్వడానికి సుముత్సుంచారు కాని కాంగ్రెస్ సభ్యులు ఆయనను కేకలువేసి, గట్టిగా అరచి కూర్చోబెట్టారు.

అయితే శ్రీమతి జోషి ప్రసంగం ముగించిన అనంతరం శ్రీ కృపలానీకి వ్యక్తిగత వివరణ చెప్పుకోవడానికి రెండు నిమిషాల సమయం ఇవ్వడంజరిగింది

### జనసంఘంపై శ్రీమతి జోషి నిశిత విమర్శ

"హిందూయేతరులను" జాతీయం చేయాలనేదే జనసంఘం ఆశయమని ఈ విషయాన్ని సరిగా అవగాహన చేసుకొన్నారా అని శ్రీమతి సుభద్రా జోషి ముస్లింలీగ్ ప్రతినిధులను తదితర అల్ప

(మిగతా 6వ పేజీలో)

అవిశ్వాస తీర్మానంపై రెండవరోజు చర్చ

## ప్రభుత్వ విధానాలకు శ్రీ పాటిల్ సమర్థన

### ప్రతిపక్షాలు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నాయని విమర్శ

న్యూఢిల్లి ఆగస్టు 20 (పి టి ఐ.) (యు. యన్. ఐ.)

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో నేడు రెండవరోజు చర్చలో ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ యస్. కె పాటిల్ కాంగ్రెస్ పరిపాలనను గట్టిగా సమర్థిస్తూ కాంగ్రెస్ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నదనీ, స్వాతంత్ర్య సమరం ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను సద్వినియోగం చేస్తున్నదని ఉద్ఘాటించారు.

ప్రజా విశ్వాసం చూరగొని, మదూర భవిష్యత్తులోనైనా అధికారం చేపట్టే విషయంలో కమ్యూనిస్టు, తదితర ప్రతిపక్షాలు ఘోర పరాజయం పొందాయని శ్రీ పాటిల్ విమర్శించారు

అవిశ్వాస తీర్మానంపై నేడు సాగిన చర్చలో ప్రభుత్వాన్ని సమర్థిస్తూ మొట మొదట శ్రీ పాటిల్ ప్రసంగించారు కాంగ్రెస్ పార్టీ, అధికారాన్ని ఎవరి మండో అన్యాయంగా లాగుకొనలేదనీ స్వాతంత్ర్య సమరానికి నాయకత్వం వహించి, ప్రజా విశ్వాసం చూరగొన్న ఫలితంగా పరిపాలనచేసే హక్కు అర్జించుకొన్నదని శ్రీ పాటిల్ ప్రకటించినప్పుడు కాంగ్రెస్ సభ్యులు బిగ్గరగా హర్షధ్వానాలు చేశారు

శ్రీ పాటిల్ 45 నిముషాలపేపు మాట్లాడారు అందులో ఎక్కువభాగం తాను అనుసరిస్తున్న ఆహార వ్యవసాయ విధానాలను సమర్థిస్తూ ఆయన ప్రసంగించారు వ్యవసాయోత్పత్తి పన్నెండేళ్ళ క్రితం రెండు కోట్ల టన్నులుకాగా, నేడు అది 8 కోట్ల టన్నులకు పెరిగిందనీ, 60శాతం పెరుగుదల స్వల్ప విషయంకాదని ఆయన చెప్పారు.

విశేషంగా అభివృద్ధిచెందిన అమెరికా, కెనడా, ఆస్ట్రేలియావంటి దేశాలలో కూడా వ్యవసాయం ఇప్పటికీ చాలా వరకు ప్రకృతిపై ఆధారపడి ఉన్నదనీ, ఇండియావంటి మధ్యాదాయ దేశంలో ఈ పరిస్థితి అర్థంలేనిదనీ విషయం కాదని ఆయన పేర్కొన్నారు. దేశంలో జనాభా పెరుగుదలకు తగినట్టు వ్యవసాయభూమి విస్తీర్ణం పెరగడానికి అవకాశం లేదనీ చెబుతూ ఉత్పత్తిని అధికం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయ మార్గమని శ్రీ పాటిల్ వివరించారు జనాభాలో 80 శాతం ఆరున్నర కోట్ల కుటుంబాలు, వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారనీ, దేశంలో పెద్దఎత్తున ఉన్న మొత్తం భూమి 35 కోట్ల ఎకరాలు అని ఆయన పేర్కొన్నారు వ్యవసాయ రంగంలో కొత్త పద్ధతులను గ్రామీణ ప్రజానీకం అనుసరించే విధంగా చేయడం అంతసులభమైన కార్యం కాదని అన్నారు

మధ్య మధ్య కమ్యూనిస్టు ఇతరప్రతిపక్షాలపై విమర్శలతో శ్రీ పాటిల్ గంభీరంగా ప్రసంగించారు

వ్యవసాయ రంగంలో సాధించిన అభివృద్ధిని గణాంక వివరాలతో లేఖాధారల పరంగా బట్టి నిర్ణయించజాలమని ఆయన చెప్పారు.

ఆహార వ్యవసాయమంత్రిత్వశాఖతన ఆధ్వర్యం క్రింద ఉన్న గత రెండేళ్ళలో ఆహార ధాన్యాల ధరలలో మొత్తమీద పెద్దగా మార్పు లేదనీ ప్రణాళిక సమస్యలను ఉత్పన్నం కాలేదని అన్నారు

తాము అనుసరిస్తున్న విధానాలపై కాకుండా సైద్ధాంతిక కారణాలపై తనను, ఆరుగురు మంత్రి శ్రీ మొరార్జి దేశాయ్‌ని కమ్యూనిస్టులు ప్రత్యేకించి విమర్శిస్తున్నారని శ్రీ పాటిల్ ఆరోపించారు తాను ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా కాక రెవెన్యూ మంత్రిగాను, శ్రీ మొరార్జి దేశాయ్ మరొక శాఖ మంత్రిగా ఉన్నప్పటికికూడా కమ్యూనిస్టులు ఏమ పై విమర్శలను మానలేరని ఆయన అన్నారు

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన ఇతర ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ ఎన్నడూ అధికారాన్ని అన్యాయంగా లాగుకొనలేదనీ, స్వాతంత్ర్య సమరంలో నిర్వహించిన పాత్ర ఆధారంగా కాంగ్రెస్‌కు అధికారం సహజంగా సంక్రమించినదని చెప్పారు నేడు కాకపోయినా రేపటి పరిస్థితులలో ఎప్పుడైనా అధికారం సంపాదించడానికి తగిన విధంగా ప్రతిపక్షాలు ప్రవర్తించాలనీ కార్యకర్తలనీ శ్రీ మసానీ వంటి మిత్రులకు శ్రీ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## పంచాంగం

బుధవారం

21-8-1963

శ్రీ శోభకృతు సంవ భాద్రపద శుద్ధ పిడియ వరకు 1-42 వరకు పుష్య ఉపరి తం 10-44 వరకు వర్జ్యం సాయం తం 6-26 మొదలు 8-9 వరకు తది తిథి

వ్యాపారస్థులకు:- వెండి నిలకడ వత్తి నూలు మ ది. నూనె గింజలు నిలకడగా ఉండును బియ్యం, చక్కెర కర్పూరం తేజి.

రైతులకు:- పశువృద్ధికి, ఎరువులు తోలుటకు. కొలతలకు దున్నకమునకు అనుకూలము

మంచి చెడలు:- వ్యాపార వృద్ధికి నూతన ఉద్యోగ ప్రవేశముకు విద్యాభివృద్ధికి, ప్రయాణాలకు, గృహములు మారుటకు, దానాలు దాతలు యుటకు శుభకార్యనిర్ణయాలకు అగ్రిమెంట్లకు, పుణ్య కార్యాలకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు:- 6-3-5.

# ఆంధ్రభూమి

బుధవారం ఆగస్టు 21-'63

## "బొంబాయి బంద్"

### బొంబాయి మహానగర జీవితం

నిన్న సంపూర్ణంగా స్తంభీభూతమైంది. ఇంచుమించు సమస్త వృత్తులకూ, పరిశ్రమలకూ చెందిన ఏడు లక్షల యాభై వేల కార్మికులు హర్తాల్ జరిపారు; తద్వారా మునిసిపల్ కార్మికులపట్ల తమ సామభూతిని ప్రకటించారు. కడచిన తొమ్మిది రోజులుగా బొంబాయి మునిసిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. "కష్టం చాలక కడుపు మంటచే తెగించి సమ్మెలు చేసేవాళ్లూ-" అన్నట్లు జీవనవ్యయ భారాన్ని అధిక ధరలనూ భరించలేక సమ్మెకు తలపడ్డారు. కరువు భత్యాన్ని యిరవై అయిదు శాతం పెంచాలని పట్టుబడ్డారు.

మునిసిపల్ కార్మికుల సమ్మె అంటే పౌరజీవితం దుర్భరం అవుతుందన్న మాట. మునిసిపల్ కార్పరేషను అధికారులు గాని, మహారాష్ట్ర ప్రభుత్వం గాని, కొంచెం సామరస్య ధోరణి ప్రదర్శించి ఉంటే, సమ్మె నివారింపబడి ఉండేది. కాని కార్పరేషన్ అధికారులు కక్షగట్టి చేశారు; రాష్ట్ర ప్రభుత్వం అగ్రహించి గదమాయించింది. సోషలిస్టు పార్టీ అధ్వర్యంక్రింద సమ్మె నడుస్తున్నది మహారాష్ట్ర ప్రభుత్వానికి అదొక అగ్రహకారణం తక్కిన ప్రతిపక్ష పార్టీలన్నీ సమ్మెను బలపరుస్తున్నవి. కమ్యూనిస్టు పార్టీ మొదట్లో తటస్థంగా ఉండిపోయినా, అటు తరువాత తన ధోరణి మార్చుకుని సమ్మెను సమర్థించింది.

ఇటు సమ్మెదారులూ, అటు ప్రభుత్వమూ-ఉభయులూ బిగిసిపోయి కూర్చున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. మునిసిపల్ కార్మికుల కోర్కెలపట్ల సానుభూతి సూచకంగా సోమవారం అర్ధరాత్రి నుండి మంగళవారం అర్ధరాత్రి వరకూ బొంబాయి కార్మిక లోకమంతా - రేవు కార్మికులు టాక్సీడ్రైవర్లు హోటలు కార్మికులు -విరేకాకాన్నంకు గుమాస్తాలతో సహా- సంపూర్ణ హర్తాల్ ప్రకటించి రంగంలోకి దిగారు. ఒకొక్క కార్మికవర్గమే సమ్మెలో పాల్గొంటూంటే ప్రభుత్వానికి ఒకొక్క సమ్మెట పోటువలే ఉన్నది ఈ వాక్యాలు వ్రాస్తున్న సమయానికి బొంబాయి నగర జీవితపు నవనాడులూ కుంగిపోయాయి. మంగళవారం సాయంత్రం శివాజీ పార్కులో బహిరంగ సభ జరపడానికి ప్రభుత్వాన్ను మతి కోరినట్లూ, అనుమతి నిరాకరించినట్లూ తెలిసింది. నిషేధ ఉత్తర్వును ధిక్కరించి నగరంలో పలుచోట్ల సభలు జరుపనున్నట్లూ బొంబాయి మజూర్ సంఘర్షి సమితి ప్రకటించింది ఇంతవరకూ అతి ప్రశాంతంగా సాగుతున్న సమ్మె అలాగే సాగుతుందో లేక మంగళవారం సాయంత్రం ఉద్రేకాలు పెరిగే సంఘటనలు జరుగుతాయో యీ సంచిక వెలువడిన సమయానికి కాని తెలియదు

వాతావరణంలో అంత ఉద్రిక్తత ఉన్నప్పుడు బొంబాయి ప్రభుత్వం కొంచెం నిగ్రహంతో ప్రవర్తించి సభలకు అనుమతి నివ్వడం ఉచితం.

కాని-బొంబాయి ప్రభుత్వానికి దూరదృష్టి కొరవడిందనేది స్పష్టమైంది. లేకపోతే పరిస్థితి యింతవరకూ రాదు. బేషరతుగా సమ్మె విరమిస్తే అటు తరవాత సానుభూతితో కార్మికుల కోర్కెను పరిశీలిస్తామని చెప్పడంతప్ప కన్నమ్ వార్ మంత్రివర్గానికి మరొక కొత్త ఆలోచన రావడంలేదు. ఇంతకూ ప్రతిష్టంభన వైదొలగడానికి కార్మిక నాయకులు చేసిన సూచన సామరస్య ధోరణిలోనే ఉంది. కార్మికులకు "కాత్కాలిక సహాయం"ఎంతయి వ్వాలో సూచించడానికి శ్రీ వైకుంఠలాల్ మెహతాను మధ్యవర్తిగా నియమిస్తే తక్షణం సమ్మె విరమించి ఆయన తీర్పుకు కట్టుబడి ఉంటామని కార్మిక నాయకులు ప్రతిపాదిస్తున్నారు. ఆ మాత్రం దిగిరావడానికి కూడా కన్నమ్ వార్ మంత్రి వర్గానికి సమ్మతంగా లేదు.

ఎందువల్ల? శ్రీ వైకుంఠలాల్ మెహతా కమ్యూనిస్టు కాదే! పోషలిస్టు కాదే! ఆయన సిసలైన గాంధేయవాది. సర్వోదయ ఆదర్శాలకు చేరువగా వచ్చే నాయకుడు. మాజీ మంత్రి. ప్రజాభిమానం చూరగొంటున్న స్వార్థరహిత, నిరాడంబర కాంగ్రెసు నాయకుడు. మంత్రిపదవి అక్కర లేదని నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిన ప్రజాసేవకుడు. ఆయన మధ్యవర్తిత్వానికి ప్రభుత్వం అభ్యంతరం ఎందుకు చెప్పాలి?

బొంబాయి సముద్ర తీరానికి కొంచెం దూరంగా సముద్రమధ్యంలో - ఒక గాంధీ విగ్రహం - సుమారు యాభై అడుగుల యెత్తున - నిర్మించడానికీ, అందుకోసం యిరవై లక్షల రూపాయలు ఖర్చు పెటడానికీ నిశ్చయించి ఆ విధంగా తమ గాంధీ భక్తిని ప్రకటించనున్న మహారాష్ట్ర ప్రభుత్వం, వైకుంఠలాల్ మెహతా వంటి సిసలైన గాంధేయవాది మధ్యవర్తిత్వానికి భయపడుతున్నది. మునిసిపల్ పేద కార్మికులపట్ల అమిత కారుణ్యంతో ప్రవర్తిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాల నైతిక విలువలు అలా ఉన్నాయి. కేంద్రం అసలు కలగచేసుకోదని శ్రీ నందా స్పష్టం చేశారు దేశవ్యాప్తంగా సామాన్య మధ్య తరగతి ప్రజల దైన్యాన్ని, అసంతృప్తినీ విస్మరిస్తున్న కొద్దీ పాలకవర్గం బలహీనపడుతుంది.

## కర్కల్ పహాడ్ గ్రామమున మహిళా మండలి

మహబూబ్ నగర్, ఆగస్టు 20

కర్కల్ పహాడ్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 21 మంది భక్తులతో మహిళామండలి ఏర్పాటు చేయబడినది శ్రీమతి బి అనసూయమ్మ ఈ మండలికి అధ్యక్షురాలుగా ఎన్నికైనారు శ్రీ యుతులు సుగుణమ్మ; రంగమ్మ; లక్ష్మమ్మ. కోటమ్మ; కార్యవర్గ భ్యులుగా ఎన్నుకొనబడారు. సమావేశానికి శ్రీయుతులు గౌరవ; జనారనరెడ్డి ఎల్లారెడ్డి హాజరైనారు గ్రామ సేవిక కుమారి దానమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

# ద్వాదశ లవణ చికిత్సను కనిపెట్టిన డాక్టర్ హెన్‌రిక్ స్చూస్లర్

(ద్వాదశ లవణ చికిత్సను కనిపెట్టిన డాక్టర్ హెన్‌రిక్ స్చూస్లర్ 142 సంవత్సరాల క్రితం సరిగ్గా రోజునే జన్మించారు. ఆ మహనీయుని జన్మదిన సందర్భంగా ఈ వ్యాసాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాము-సం.)

మానవాళిని ఉద్ధరించటానికి జన్మించిన అనేక మంది మహాత్ములలో డాక్టరు స్చూస్లరు ఒకరు హోమియోపైద్య విధానంలో సంస్కారం కలించి సామాన్యుల కనుబాటులో వుండేటట్లు ప్రవేశపెట్టి వైద్యలోకానికి ఎనలేని సేవ చేసిన మహనీయుడీయన అయిన 21-8-1821వ తేదీన జర్మనీదేశములో జన్మించిరి. వీరు పారిస్, బెర్లిన్ నగరములలో అనేక సంవత్సరములల్లోపలి వైద్యము నభ్యసించి అనుసరించుచూ తర్వాత హోమియోపతి విధానములోస్థిరపడిరి అటు తర్వాత జాగ్రత్తగా పరిశోధన జరిపించి "ద్వాదశ లవణ చికిత్స" అనే యీ క్రొత్త విధానము (The Twelve Biochemic Remedies)కనిపెట్టి వ్యాప్తిలోనికి తెచ్చిరి. ఈనాడు (ఆగస్టు 21) మన దేశములో కూడ యీ బయోకెమిక్ విధానము ననుసరించే హోమియో వైద్య బృందము చాలా దరూ యీ మహనీయుని జన్మదినోత్సవం జరిపి ఆయనను స్మరించి కృతజ్ఞతచిహ్నంగా యీ విధానం మరింత వ్యాప్తి కానిచెదరు గాక.

వ్యాధినిరోధమే నివారణకంటెమేలు అనేది ఒక ఆంగ్ల సామెత. వైద్యశాస్త్రానికి సంబంధించిన ప్రతి మహనీయుడు యీ సూత్రాన్ని ప్రవచించినదే అడుగు ముందు వేయరు. భారతదేశం వంటి బీద దేశపుప్రజలు పదిరూపాయిలు కన్సల్టేషన్ ఫీజు; 10 రూపాయిలు యింజక్షను ఫీజు; పది రూపాయిలు యింజక్షను మందులు టానిక్‌ల కొనుగోలుకి; మరో పది రూపాయిలు వైద్యుల టాక్సీలకి చెల్లించలేరు అయినా తల తాకట్టుపెట్టి అలా ఖర్చుచేస్తున్నారంటే ధనం వుండి కాదు. తక్కువ ఖర్చులో శాశ్వత చికిత్స ఉత్తమ చికిత్స అయిన యీ హోమియో అయుర్వేద బయోకెమిక్ ప్రాకృతిక చికిత్సలు అందుబాటులో లేక పోవటం ప్రజానీకానికి అవి వున్నాయన్న సంగతి తెలియక పోవటం కారణం. అయితే ఆయా వైద్యులెత ప్రచారం చేసినా ప్రజలు నమ్మరు. పైగా తవంతట తాను బయటపడే వైద్యునికి విలువ ఎందుకుంటుంది? ఆ ప్రచారం ప్రభుత్వం వారు చేయాలి. ప్రభుత్వం వారికి అన్నీ తెలుసు. గత సంవత్సరం హైద్రాబాద్‌లో హనుమాన్ పేకిడీలోని దివ్యజ్ఞాన సమాజ భవనంలో హోమియోపతి వైద్య విధాన నిర్మాత డాక్టరు హానిమన్ జన్మదినోత్సవ సభలో ప్రఖ్యాత బయోకెమిక్ మరియు హోమియో వైద్యులు డాక్టరు జయసూర్య యీ విషయాలన్నీ అదే సభకు అధ్యక్షులు ప్రారంభకులుగానున్నఆరోగ్య మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ గారికి ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి చక్కగా వివరించి చెప్పారు. మానవాళికి నేటి అల్లోపతి వైద్యవిధానంచేస్తున్న రెండు పాశ్చాత్య దేశాలలో నేటి ప్రముఖ అల్లోపతి వైద్యులయిన వారు చేసిన వివరణలన్నీ డాక్టర్ జయసూర్య గారు పూర్వకంగా చూపించారు వారి వాదన విని ఆ యిద్దరు మంత్రులు తమ శక్తికొలది యీ బయోకెమిక్ అండ్ హోమియో పతి విధానాలను అమలులోనికి తెస్తామని హామీనంచేశారు యీ విధానాలు యిలా మన దేశంలో తగినంత వ్యాప్తికాలేదు కనుక ఒక్క పర్లికి పెక్కు మాత్రమే అల్లోపతి పద్ధతిలో వృద్ధి చేసి మిగిలిన చిన్న చిన్న వైద్యశాలలన్నీ యీ హోమియో-బయోకెమిక్ విధానాల ద్వారానాగి లేదా యితర దేశీయ వైద్యశాలలు స్థాపించిగాని చేయాలని ప్రభుత్వంపై విజ్ఞులంతా వత్తిడిచేయాలని కోరుతున్నాను. ఎందుకంటే నేటి ప్రభుత్వం ఒక ఖచ్చితమైన విధానాన్ని అనుసరించక ఎక్కువమంది ప్రజలు ఎలాకోరితే అలా అనే విధానం అనుసరిస్తోంది కనుక-చొరతనం ఖచ్చితమైన అసలైన చికిత్స-అయిన యీ బయోకెమిక్ హోమియో విధానాన్నీ, వైద్యశాలలనూ ప్రారంభించాలని ప్రజలంతా ప్రభుత్వంవారిని కోరాలని ప్రార్థిస్తున్నాను.

అంతటి విశిష్టమైన యీ విధానంలోని విశేషాలు క్లుప్తంగా విన్నవిస్తాను.

డాక్టర్ స్చూస్లర్ గారు కనిపెట్టిన ద్వాదశ లవణ చికిత్స — —

ప్రజలు తా చక్కని ఆరోగ్యమార్గాలు అనుసరించి వ్యాధులను నివారణ చేయాలని (సులభంగా వ్యాధిగ్రస్తులు కాకూడదని) వీరి మొదటి ప్రవచనం. అంతగా విధిలేక ఏదైనా రోగమంటూ వస్తే అతిసులభంగా అసలు వైద్యం చేశాలా లేదా అన్నట్లు శాశ్వత చికిత్స చేయాలని వీరి రెండవ ప్రవచనం. వైద్యం చేయాల్సింది రోగికి గాని రోగానికి కాదని వీరి వాదం రోగ కారణాన్ని కనుక్కొని దాని శాశ్వత నివారణకు రోగి మనస్తత్వాన్ని బట్టిజాగ్రత్తగా చికిత్స చేయాలని తాత్పర్యం. ఈ సూత్రాలు డాక్టరు స్చూస్లర్ గారికి ముందే హోమియో వైద్యంలో వున్నాయి. 18వ శతాబ్దంలోనే జర్మనీ దేశంలోనే డాక్టరు శామ్యూల్ హానిమన్ హోమియో విధానాన్ని కనిపెట్టి అందులో ఎంతో అభివృద్ధి కావించారు డాక్టరు స్చూస్లర్ గారు దాన్నికు స్వీకరించారాఅన్నట్టు ఈ సులభమైన యీ బయోకెమిక్ విధానాన్ని కనిపెటారు (1) కాల్కేరియా ఫ్లోర్ (2) కాల్కేరియా ఫాస (3) కాల్కేరియా ల్యు (4) పెరంఫాస్ 5) కాలీమూర్ (6) కాలీఫాస (7) కాలీ సల్ఫ్ (8) మెగ్నేషియాఫాస (9) నేట మూర్ (10) నేట ఫాస (11) నేట సల్ఫ్ (12) సైలీషియా అనే ద్వాదశ (12) లవణములు మన శరీరంలో వున్నాయని యివి లోపించినపుడు మానవులు రోగగ్రస్తులవుతారనీ ఏవ లవణాలు ఎలా లోపించాయో వైద్యులు జాగ్రత్తగా పరిశీలించి సూక్ష్మమోతాదులలో యీ లవణాల్ని ఆయా రోగులకు యివ్వటంద్వారా రోగ నివారణ చేయవచ్చనీ వీరి క్రొత్త సిద్ధాంతం. ఎన్నో వందల మందులు హోమియోలో వున్నాయి వీరు కేవలం యీ పన్నెండు లవణాలతో సూక్ష్మ రూపంలో వైద్యం చేసి పన్నూవేల రోగాలు వయంచేసి చూపించారు. యివ్వటికే ప్రపంచంలో అన్ని దేశాల్లోనూ మన దేశంలోనూ అనేక వందలమంది డాక్టర్లు (అల్లోపతి ఆయుర్వేద వైద్యులుకూడా) యీ విధానాన్ని అనుసరించి రోజు అనేక వేల మందికి చికిత్స చేస్తున్నారు అనేక మంది గృహస్తులుకూడా అతి సులభమైన యీ విధానాన్ని పఠించి కొందరు గురుముఖంగా నేర్చుకొని వైద్యులను పిలవకుండానే యీ ద్వాదశ లవణాల్ని తమతమ యిండ్లలో వుంచుకుని అవసరం వెంబడి వారే వారి వారి కుటుంబము లోని వారికి చికిత్స చేసుకుంటున్నారు.

ఈ పన్నెండు మందులూ ఒక్కొక్క డ్రాము చొప్పున కొంటే వెల రు 3/లు మాత్రమే అగును. ఈ మాత్రపు మందులు ఒక వైద్యుడు ఒక చిన్న గ్రామంలో వుంటే వందల కొద్దీ రోగులకు సేవచేయవచ్చును. దీనిని బట్టి యీ మందులలోని చౌకదనాన్ని ప్రజలు గ్రహించగలరు గాక యీ వైద్యశాలలు చిన్న గ్రామాలలో ప్రభుత్వం నాపిస్తే యిప్పుడు అనవసరంగా అల్లోపతికొరకు పెడుతున్న మితిలేని ఖర్చు నాలవ వంతుకు తగ్గిపోయి ఎంతో పొదుపుకు అవకాశం కలుగు. డాక్టర్లకొరతకూడా తీరును. ప్రజలు ప్రతికులవారు యీ విషయాన్ని బాగా గ్రహించి తగు ప్రచారం చేసి యీ విధానంతో వైద్య సౌకర్యాలు పొందిమన దేశపు దుబారా ఖర్చును తగ్గించటంలో సాయపడుదురు గాక అనేక పాశ్చాత్య దేశ ప్రభుత్వాలు యీ విధానాన్ని గుర్తించి తగిన ప్రోత్సాహం చేస్తున్నవి.

మొట్ట మొదట ఆంధ్రములో యీ విషయంపై "ద్వాదశలవణ చికిత్స" అని ఒక చిన్న గ్రంథం బ్రాసి ప్రకటించి విఖ్యాత వైద్యులు కాకినాడ వాస్తవ్యులు అయిన శ్రీ యనమండ గణపతిరావు గారికి యీ వైద్య విధానం బాగా ప్రచారం చేసిన ప్రఖ్యాత వైద్యులు గుడివాడ వాస్తవ్యులు శ్రీ లంక రామారావుగారికి తదితరులకి ఆంధ్ర ప్రజలెంతో ఋణపడియున్నారు శ్రీ లంక రామారావుగారు గుడివాడలో స్థాపించిన కాలేజి ప్రభుత్వ సహాయంతో మహా సంస్థయై యీ నాడు ఆంధ్ర ప్రజలకు బయోకెమిక్ హోమియో వైద్య శిక్షణ యిచ్చే ఏకైక కళాశాలగా ఉప్పొంగున్నది

డాక్టరు స్చూస్లరు వంటి వారి సేవలకు జోహారులర్పిస్తూ ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

## డాక్టర్ ఇ.యస్.ఆర్. శర్మ

## భారత ప్రభుత్వ ముద్రణాలయాలవిస్తరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19

భారత ప్రభుత్వ ముద్రణాలయాల ముద్రణశక్తిని తృతీయ ప్రణాళికా కాలం పూర్తయ్యేలోగా 40 శాతానికి పైగా అంటే ప్రస్తుతం 9 లక్షల పుటల నుంచి 12.61 లక్షల పుటలకు పెంపొందించాలని తలపెటబడింది. ఈ మూడేళ్ళలోనూ ఫారముల ముద్రణ శక్తిని కూడా దాదాపు 8 వేలటన్నులు పెంచాలని తలపెట్టారు.

కేంద్రనిర్మాణ గృహనిర్మాణ పునరావాసకల్పన మంత్రిత్వశాఖ పూర్తి చేసిన విస్తరణ కార్యక్రమం క్రింద రూ 6 88కోటలవర్తయ్యే అయిదు కొత్త పథకాలు అమలు జరుగుతున్నాయి

పార్లమెంటు వర్షాలను ముద్రించేందుకు గాను ఢిల్లీలో ప్రత్యేకంగా ఒక ముద్రణాలయాన్ని నెలకొల్పుతున్నారు తత్ఫలితంగా, పరోజు పార్లమెంటు చర్చలను అరోజే ముద్రించడానికి వీలు కలుగుతుంది

కోయంబత్తూరు (మద్రాసు రాష్ట్రం) కోరాట్టి (కేరళ) న్యూఢిల్లీలలో కొత్తగా ముద్రణాలయాలను నెలకొల్పుతున్నారు

కోయంబత్తూరులోని ముద్రణాలయం పునఃకాలమూ, పోస్టర్లమూ, తదితర దృశ్య ప్రచార పత్రాలనూ ముద్రిస్తుంది ఈ సంవత్సరం ఆఖరులోగా అది పని ప్రారంభిస్తుంది.

కోరాటిలో కొత్త ముద్రణాలయం నిర్మాణానికి ప్రాథమిక పనులాలు పూర్తయ్యాయి. 1965మే నెలఖరు నాటికి దీని నిర్మాణం పూర్తవుతుంది. ఇందుకుగాను మొత్తం రూ 104లక్షలు కేటాయించారు.

న్యూఢిల్లీలో కొత్త ముద్రణాలయం నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. 1966 మార్చి నెలాఖరునాటికి దీని నిర్మాణం పూర్తవుతుంది. ఇందుకు రూ171 లక్షలు కేటాయించబడింది.

# ధరలు పెంచిన వర్తకుల అరెస్టు

## రక్షణ నిబంధనలను కఠినంగా అమలు పరచినట్లు లోక్‌సభలో పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి.టి.ఐ)

భారత పరిస్థితిని అవకాశంగా తీసుకొని అక్రమ లాభార్జనకు యత్నించిన ఆహార ధాన్యాల వర్తకులపై చర్య గైకొనడానికి భారతరక్షణ నిబంధనలను ఉపయోగించినటు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్.కె పాటిల్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

సమ్మ వ్యతిరేక వర్తకులపై చర్యలు గైకొనడానికి రక్షణ నిబంధనలను ఉపయోగించవలసినదని రాష్ట్రాలకు కేంద్రం లేఖ పంపినట్లు ఇంతకు పూర్వం ఉప మంత్రి శ్రీ థామస్ అన్నారు.

నిబంధనలు ఎక్కడైనా ఉపయోగించిన సంఘటన ఉన్నదా అని శ్రీ హోమిదాజీ ప్రశ్నించగా ప్రభుత్వం నిరయించిన ధరలకు అమ్మక అరెస్టయిన వర్తకులు వందలాది మంది ఉన్నారని శ్రీ పాటిల్ సమాధానమిచారు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అభ్యర్థనకు అనుగుణంగా కేంద్రం బియ్యం సరఫరా చేస్తున్నదని శ్రీమతి రేణూ చక్రవర్తి తదితరులూ అడిగిన ప్రశ్నలకు శ్రీ పాటిల్ సమాధానమిచ్చారు, పశ్చిమ బెంగాల్ లో బియ్యం ధర పెరవడిందని శ్రీ థామస్ అన్నారు బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలో బియ్యం ధర విపరీతంగా పెరిగిన ప్రాంతాలలో ధరలు మళ్ళీ తగ్గు ముఖం పట్టాయని ఆయన అన్నారు.

అస్సామ్‌కు వలసిన ఆహార ధాన్యాలను కేంద్రం పూర్తిగా అందజేసిందని కేరళలో నిరుటికంటె ఈ ఏడు బియ్యం ధర తక్కువగానే వున్నదని ఆయన అన్నారు.

## నిజామాబాదు జిల్లా వెండి బంగారు పనివారల సంఘం

నిజామాబాద్ ఆగస్టు 20

స్థానిక పురమందిరంలో ఈ నెల 8న జరిగిన జిల్లా వెండి బంగారు పనివారల సమావేశానికి పట్టణ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్ అధ్యక్షత వహించారు. పరిసర తాలూకాలు, గ్రామాలనుంచి సుమారు రెండువందల మంది స్వర్ణకారులు ఈ సమావేశానికి హాజరైనారు. రాష్ట్ర వెండి బంగారు పనివారల సంఘ అధ్యక్షులు శ్రీ నందిపాటి వీరాచారి, హైద్రాబాదు నగర స్వర్ణకారుల సంఘ అధ్యక్షుడు శ్రీ యం. గోవిందాచారి, తెలంగాణా ప్రాంతీయశాఖ కార్యదర్శి శ్రీ చొప్పదండి రాజమల్లయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ యం. యాదగిరి అతిథులకు అతిథులకు స్వాగతం చెప్పి స్వర్ణకారుల ప్రాచీన ఆధునిక నిధి గతులను ప్రస్తావించారు.

సమావేశంలో శ్రీయుతులు ఎస్ వీరాచారి, కె.వి.గంగాధర్ యం గోవిందాచారి, రాజమల్లయ్య, వి. నరసింహాచారి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీయుతులు వి. సత్యాచారి. నెమ్మటూరి బాలరాయణాచారి, ఎల్లారెడ్డి బహ్మయ్య, అంచనూరు అనుమాండ్లాచారి కృషిఫలితంగా జిల్లా వెండిబంగారు పనివారల సమావేశం జరిగింది. వక్తల ఉపన్యాసాల అనంతరం శ్రీ ఎస్. వీరాచారి అధ్యక్షతన నిజామాబాదు జిల్లా వెండి బంగారు పనివారల సంఘానికి జరిగిన ఎన్నికలలో సంఘ నూతన కార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికైనారు. అధ్యక్షఉపాధ్యక్షులు శ్రీయుతులు వి. వెంకటేశంఆచారి. బోధనంరాములు ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు బి లక్ష్మీరాజు ఎల్లారెడ్డి బ్రహ్మయ్యఆచారి. కోశాధికారి శ్రీ దోమకొండ వెంకటేశ్వరఆచారి, కార్యవర్గసభ్యులు — శ్రీ యుతులు వడ్లూరు లింగయ్యాచారి (కామారెడ్డి) వి లక్ష్మీనర్సయ్య (బోధన్) నూనె ధర్మపురి చలిమెడ శాంతయ్య అర్మూర్ కొత్త బ్రహ్మయ్య, కటుకూరి రామచంద్రం (ఎల్లారెడ్డి) పాతూరు గోపాలాచారి. కాసోజు ప్రకాశ్ (బాన్సువాడ) అమరాది కిష్టస్వామి, కాడెం గంగారాం (దూకులూరు). శ్రీ బి. సత్యాచారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## హైదరాబాద్ కెమికల్స్ ఫెర్టిలైజర్స్ కార్మికుల ఫెడరేషన్ ఏర్పాటు

### బెల్లంపల్లి యూనిట్ కొనసాగించాలని అభ్యర్థన

సికింద్రాబాద్, ఆగస్టు 20(ఎ.ఎన్ ఎస్.)

హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కార్మికుల సంస్థలు బెల్లంపల్లి, మోలాలి, కొత్తగూడెంలలో వున్న కార్మికులు, రాష్ట్ర ప్రదేశ్ హిందీ మజూర్ సభ అధ్యక్షులు శ్రీ ఎస్ బి గిరి అధ్యక్షతన కింద ఈ నెల 17, 18 తేదీలలో సమావేశం జరిపారు.

హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సంస్థకాలూకు మూడు యూనిట్లకు ప్రాధాన్యత నిస్తూ ఫెడరేషన్‌ను స్థాపించాలని ఎకగ్రీవంగా తీర్మానించారు ఈ నూతన సంస్థకు హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సిబ్బంది ఫెడరేషన్ అని నామకరణం చేయాలని నిర్ణయించారు.

బెల్లంపల్లి లోని ప్రస్తుత యూనిట్‌ను పడకొట్టాలని పై కంపెనీ యజమానులు ఆలోచిస్తున్నందున ఈ సమావేశంలో విచారాన్ని వెల్లడించారు ఫెర్టిలైజర్స్‌కు కావలసిన నైట్రిక్ ఆసిడ్, హైడ్రోక్లోరిక్ ఆసిడ్, సల్ఫ్యూరిక్ ఆసిడ్‌లకు గిరాకీ పెచ్చించటంవల్ల పై కి తెలిపిన యూనిట్‌ను అభివృద్ధి చేయాలిసివుంది.

ఈ సంస్థ యజమానులు, పరిశ్రమకు కావలసిన ముడి పదార్థములను పశాలంలో సేకరించటానికి, తగు మాత్రపు శ్రమకు పూనుకుంటే, పై కి తెలిపిన యూనిట్ పనిచేస్తూ వుండేదని ఈ సమావేశంలోని సభ్యులు అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం జాతీయఅత్యవసరపరిస్థితిలో ఈయూనిట్‌ను ఆపివేయాలని అలోచించటం బాధాకరమైనదిగా అంతేగాక అనేకమంది నిరుద్యోగులు కావటం, మిక్కిలి అవసరమైన ఉత్పత్తికి నష్టం కలుగుతుతన్నదనీ, తెలియజేస్తాయి,

అటు తరువాత పై సమావేశంలో, మోలాలి వద్దనున్న యూనిట్ ప్రయోజనకరంగాలేకపోవటాన్ని గురించి సమాలోచన చేశారు. ప్రారంభదశలో ఎక్కువ మందిని పర్యవేక్షణకై నియమించ వలసిన అవసరం లేదని, ఆ సమావేశంలో. సభ్యులు తమ అభిప్రాయం వెల్లడించారు.

ఈ పర్యవేక్షక సిబ్బందిని నియమించి నప్పటికి, ఈ సంవత్సరం జూలై 27వ తేదీ నుండి ప్రధానమైనయాంత్రికలోపం తలఎత్తించింది. ఆయంత్రమునకు కావలసిన విడిభాగములను విదేశాలనుండి తెప్పించుకోవాలి. కాని ఆయంత్రాన్ని తిరిగి ప్రారంభించే అవకాశం సమీప భవిష్యత్తులో గోచరించటంలేదు.

పైన పేర్కొనిన మూడు యూనిట్లలోని క్రమ విరుద్ధ చర్యలు "పరిపాలనా లోపములు" పరిశీలించటానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించాలని మరొక తీర్మానాన్ని ఈ ఫెడరేషన్ సమావేశంలో చేశారు.

అట్టి కమిటీలో కార్మిక ప్రతినిధులను కూడా సభ్యులుగా నియమించాలని అభ్యర్థించారు.

ఇటువంటి పరిస్థితిలో పై సంస్థ యజమానులు బెల్లంపల్లి యూనిట్‌ను మూసివేస్తే, యితర అనుబంధ సంస్థల కార్మికులందరు ఎటి పరిస్థితి నైనను ఎదుర్కొనడానికి జనరల్ సమ్మెను ఆందోళనను చేయటానికి సిద్ధంగా వుండాలని ఫెడరేషన్ కార్మికులకు విజ్ఞప్తి చేసింది.

### నూతన కార్యవర్గం

అధ్యక్షులు శ్రీ ఎస్. బి. గిరి ఉపాధ్యక్షులు శ్రీ డి. పాపారెడ్డి, జనరల్ కార్యదర్శి శ్రీ వి జి దొరస్వామి సంయుక్త కార్యదర్శి శ్రీ బి. ఎల్. బంగారబాబు కోశాధికారి శ్రీ ఎస్. దత్తాత్రేయ.

# క్రుశ్చేవ్, టిటో చర్చలలో చైనా యుద్ధోన్మాదానికి ప్రథమస్థానం

బెల్ గ్రేడ్, ఆగస్టు 20 (పిటిఐ)

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చైనా వహిస్తున్న "విధ్వంసక పాత్ర", అనుసరిస్తున్న "యుద్ధోన్మాద వైఖరి"పై పే క్రుశ్చేవ్ టిటోలు ప్రధానంగా చర్చించగలరని యుగోస్లావియా వర్గాలవారు అన్నట్టు పి.టి.ఐ. విలేకరి శ్రీ ఆర్ వరదాచారి తెలుపుతున్నారు.

ఇరుదేశాల నాయకులూ చర్చ జరిపే అంశాలలో చానికి ప్రధాన పాత్ర లభించగలదని ఆ వర్గాలవారు అన్నారు.

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ యుగోస్లావియాలో రెండు వారాలపాటు విశ్రాంతి తీసుకుంటారు. తత్సమయంలోనే ఇరుదేశాల నాయకులూ చర్చలు జరుపుకొంటారు.

గత రెండు నెలల్లోనూ వైదేశాల విభేదాలు సైద్ధాంతికరంగాలనుండి బహిరంగ నిందారోపణలకు విస్తరించినవి ఈ విభేదాల పరిష్కారానికి మార్గాలను అన్వేషించే బదులు ఈవిభేదాలను ఇతర దేశాలకు కూడా వ్యాపింపచేయాలని బుద్ధి పూర్వకంగాయత్నించడంలోనే చైనా అంతర్యంపై ఇరు దేశాల నాయకులూ తమ తమ అభిప్రాయాలను ఎరుపరచుకోవడం కాయమని ఈ వర్గాల వారు అన్నారు.

మాస్కో పెకింగ్ సైద్ధాంతిక దర్పలు ముగిసిన తరుణంలో పరిహారులలోనే చైనా సేనల సమీకరణ, భారతదేశంపై దాడిపైన, ముఖ్యంగా ప్రపంచ శాంతి సంస్థాపనలో తటస్థ రాజ్యాలు నిర్వహిస్తున్న పాత్రపట్ల పెకింగ్ విరుద్ధ వైఖరి ప్రకటించడం పైన ఇరుదేశాల నాయకులూ చర్చించ గలరని యుగోస్లావియా విదేశాంగ శాఖాధికారులు పెక్కుమంది విశ్వసిస్తున్నారు.

యుద్ధము శాంతి, ప్రపంచ శాంతి సంస్థాపనలో తటస్థ రాజ్యాల పాత్ర, అనే విషయాలలో చైనా తన అభిప్రాయాలను రష్యా, తదితర మిత్రరాజ్యాలపై రుద్దడానికి ఇండియాపై దాడి చేసినదని వీరు అభిప్రాయపడుతున్నారు.

పాకిస్తాన్‌తో అన్ని చిన్న రాజ్యాలతోటి తన సరిహద్దు సమస్యను చైనా పరిష్కరించుకొన్న విషయాన్ని గమనిస్తే చైనా ఆశయం బోధపడగలదని ఒక అధికారి అన్నారు.

ఇండియాపై చైనా

# ఉపగ్రహాలద్వారా శీఘ్రగతిలో వార్తల ప్రసారానికి అవకాశం

## డాక్టర్ భగీరథరావు వివరణ

హైదరాబాదు, ఆగస్టు 20

అమెరికా త్వరలో ప్రయోగించనున్న వీకన్ ఉపగ్రహం సహాయంతో ముఖ్యమైన అయోనావరణ గురించి జరుపనున్న పరిశీలనలు ముందు ముందు ప్రపంచంలో ఒక చోటనుంచి ఇంకొక చోటికి వార్తాప్రసారాలనుమరింతస్పష్టంగా మాత్వరగానూ జరపటానికిఅవకాశంఏర్పడుతుందని ఎలక్ట్రానిక్స్ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ ఇ. భగీరథరావు చెప్పారు అమెరికన్ సైన్యానికి, అంతరిక్ష విషయాల సంస్థ (నాసా) దాన్ని త్వరలో ప్రయోగిస్తుంది.

ఇండియా ప్రభుత్వపు రక్షణ శాఖ శాలాలకు డిఫెన్స్ ఎలెక్ట్రానిక్స్ రిసెర్చి లేబరేటరీ (పరిశోధనసంస్థ)లో శాస్త్రవిషయాల సీనియర్ అధికారి డాక్టర్ భగీరథరావుకూడా ఈ అమెరికన్ ప్రయోగంలో పాల్గొంటారు.

డాక్టర్ రావు ఈ ప్రయోగంగురించి ఇంకా ఈ విషయాలు చెప్పారు;

"అయోనావరణానికి రేడియో తరంగాలను ప్రతిఫలింప చేసే గుణం ఉన్నది. అందువల్ల భూగోళంమీద ఒక చోటు నుంచి మరొక చోటికి సందేశాలను పంపటానికి వీలుకలిస్తుంది. ఇప్పుడు తల పెట్టిన ఈ అమెరికన్ ప్రయోగంలో అయోనావరణ లక్షణాలను ప్రపంచం అంతటా పరిశీలన జరుపుతారు ఇందువల్ల చివరికి బాగా సమ్మతంగా పనిచేసే ప్రసారాల పద్ధతి రూపొందుతుంది.

"వివిధ దేశాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇప్పటికంటె ఉత్తమమైన సమర్థమైనపద్ధతిఉంటే అది దేశాలమధ్య సఖ్యతవృద్ధికి దారి తీస్తుంది. ఫలితంగా ఈ ప్రపంచం మానవునికి క్షేమకరమవుతుంది."

"ఈ పరిశీలన పథకంలో పాలొనే అవకాశం నాకు కూడా లభించటం నాకు సంతోష కారణమవుతున్నది. ఈ మహాకార్యానికి నా శక్తి మేరకు కావలసిన కృషి చేస్తాను" అన్నారు డాక్టర్ భగీరథరావు

అయోనావరణం గురించి జరిపే ఈ పరిశీలనల్లో పాల్గొనటానికి ఎంచుకోగా ముందుకు వచ్చిన 40 మంది వివిధ దేశాల శాస్త్రజ్ఞులలో డాక్టర్ రావు ఒకరు అమెరికా ఈ వీకన్ ఉపగ్రహాన్ని ఈ పరిశీలన కోసమే ప్రత్యేకంగా ప్రయోగిస్తున్నది ఈ శాస్త్రవేత్తలు ప్రపంచంలో వేరు వేరు దేశాలలో ఉండి, ఈ ఉపగ్రహంపంపే సమాచారాన్ని కొన్ని ముఖ్య వైజ్ఞానిక పరిశోధనాల సహాయంతో గ్రహించి అయోనావరణం నిర్మాణ విధాన రూపాన్ని చిత్రీకరిస్తారు ఇందుకు వారు ఎంచెనా రేడియో రిసీవర్, కాలమాన పరికరం రికార్డరు వంటి శాస్త్రపరికరాలు ఉపయోగిస్తారు ఈ పరికరాలన్నీ చాలా సులువైనవి కావటం వల్ల ఇంతమంది ఇందులో పాల్గొనటానికి వీలుకల్గుతున్నది నాసా బాలూరు అంతరిక్ష ఉపగ్రహ ప్రయోగ కార్యక్రమంలో ఇంతమంది ఇదివరకెప్పుడూ పాల్గొనలేదు

అయోనావరణం అంటే భూమికి 85 వేళ్ళ ఎత్తునుంచి ప్రారంభమయ్యే పొర ఇది విద్యుత్తుతో నిండిన వాయువులతో కూడి ఉంటుంది. రేడియో తరంగాలకు ఒక ఖండంనుంచి మరొక ఖండానికి ప్రతిఫలించేటప్పుడు ఫలకగా ఇది ఉపయోగపడుతుంది కనుక దీని పరిశీలనకు ఇంత పెద్దఎత్తున అంతర్జాతీయ సహకారంతో పూనుకొంటున్నారు రేడియో తరంగాలకు దూరానికి ప్రతిఫలింప చేసేసాధనం నూతన శాస్త్రరీత్యాను కూడా ఈ పథకాన్ను గురించి ఇంతవరకు పూర్తిగా తెలియదు

వివిధ సౌర ప్రవృత్తులవల్ల ఈ అయోనావరణంలో ఎటువంటిమార్పులు వస్తాయి ఈ తరుణంలో ఏ మార్పులు వస్తాయి, రోజులో ఏ వేళప్పుడు ఆపొరలో మార్పులు ఎట్లా ఉండేవి తెలుసుకొనటానికి ఇప్పుడు పూనుకొంటారు, ప్రసారాల ఫ్రీక్వెన్సీలను ప్రసారాలకు విఘాతాలు జరగకుండానికి కారణాలను గ్రహించగా ఉపకరించటానికి ఇటువంటి పరిశీలనల ఫలితాలు తోడ్పడతవి (ఈ పథకానికి సమీపాన ఉన్న — వాతావరణం త్వరగా మారుతుంటుందో అయోనావరణంలో కూడా అంత త్వరగా మార్పులు వస్తుంటవి

ఈ ప్రధాన ప్రయోగం కాక అర్థ డజను రాకెట్లు ప్రతి బి బాలు సహాయంతో "లేజర్" పరికరాలు కూడా జరపాలని ఆలోచిస్తున్నారు ఈ రకెట్లను ఉపగ్రహాలు అమర్చి పంపుతారు. ఇట్లా అంతరిక్షంలో ఉపగ్రహంతో లేజర్ పరికరాలను ఇదే మొదటిసారి లేజర్ అనే పేరు మీటర్ ఇదొక రకమైన కాంతి కిరణాలు ఇది అతి శక్తివంతమైన కాంతి పుంజాన్ని జనింపజేస్తుంది ఈ కాంతి పుంజ అత్యల్పమైన అర్థవలయంలో కమిడి ఉంటుంది

వీకన్ ఉపగ్రహాన్ని ధ్రువాలమీదుగా వెళ్ళే రహదారిని వృత్తమార్గం భూగోళం చుట్టూ భూమికి 600 మైళ్ళ ఎత్తున తిరిగేలాగా ప్రయోగిస్తారు కాబట్టి కొంటున్నారు. ఈ రకమైన ప్రదక్షిణ మార్గంలో ఉపగ్రహం ఉన్నప్పుడు అక్కడి ఉపగ్రహం క్రిందనే తన చుట్టూ తాను తిరుగుతుంటుంది కనుక ఈఉపగ్రహం 24 గంటల సేపు భూమి తాలూకు అయోనావరణాన్ని చూస్తూ ఉంటుంది.

ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించిన తరువాత అది ఏ వేళకు ఏ ప్రదేశంలో ఉండేదీ ఆయా ప్రదేశాలలో పనిచేసే ఈ శాస్త్రజ్ఞులకు ముందుగా తెలుపుతుంటారు అట్లా సమాచారం రాగానే వారు తమ పరికరాలచేత పని చేయించటం ప్రారంభించి ఉపగ్రహం నుంచివెలువడే రేడియో తరంగాలు అయోనావరణం గుండా పయనించినప్పుడు ఎట్లా మారేదీ గమనిస్తారు

అయోనావరణపు వీకన్ ఉపగ్రహం అనే ఈ కొత్త ఉపగ్రహాన్ని అమెరికా వాయుదళం వారి వాయు మార్గదర్శక ఉపగ్రహాన ఆధారంగా నిర్మించారు. దీనిని వాసా సంస్థ వారికోసం జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ శాలాకు అనువర్తన పదార్థ విజ్ఞానశాస్త్ర పరిశోధనాగారం వారు రూపొందించి నిర్మించారు, అష్టభుజాకారంలో ఉండే దీని బరువు 120 పౌనులు దీనికి నాలుగు రెక్కలు ఉంటవి ఈ నాలుగు రెక్కలకు అమర్చి ఉండే సౌరఘటాలు సూర్యరశ్మిని విద్యుచ్ఛక్తిగా మార్చి నికిల్ కాడ్మియం బ్యాటరీలను నింపుతుంటవి ఈ ఉపగ్రహంలోని భాగాలు మూడ్రేళ్ళ పాటు పనిచేయటానికి వీటినుంచి విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

## హుస్నాబాదులో దొంగ తనాలు

హుస్నాబాదు, ఆగస్టు 20

కరీంనగరం తాలూకాలోని హుస్నాబాదు గ్రామంలో 16వ తేదీన రాత్రి స్థానిక బస్ స్టాండ్ వద్దనున్న మ్యాదరి మల్లయ్య, కోడం యిస్తారి, మోహన్ సింగ్ అనేవారిఇండ్లలో దొంగలుపడ్డారు 500-00 రూపాయిలు నగదు, బంగారు, వెండి నగదు పోయినవి.

స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి.)

# అగ్ని దయ్యం

బెర్లిన్, ఆగస్టు 20 (ఎ. పి)

తన వర్ణాన్ని అందంగా మార్చడానికి కంకణం కట్టుకొన్న బెర్లిన్ పొలిమేరలోని స్పాండే పట్టణ పౌరుని కోసం పోలీసులు ఇప్పుడు తీవ్రంగా గాలిస్తున్నారు.

అంటే పట్టణాన్ని అందంగా మార్చడానికి పోలీసులకు అభ్యంతరం లేదు కాని అందుకు అయన అనుసరిస్తున్న పద్ధతిని వారు వ్యతిరేకిస్తున్నారు ఆ పద్ధతి ఏమిటంటే వికారంగా ఉన్న ఇళ్ళను తగులబెట్టడం

"అగ్నిదయ్యం" అని ప్రతికల పేరు పెట్టిన ఆ వ్యక్తి రెండు నెలల క్రితం తన ఉద్యమాన్ని ప్రారంభించినది

ఇప్పటికి 25 ఇళ్లు తగులబెట్టింది 4 లక్షల మార్కుల ఆస్తి నష్టం సంభవించినది.

ఆ "అగ్నిదయ్యం" పాత ఇళ్లను, గుడిసెలను న్యూస్ పేపర్ స్టాండ్‌లను తగులబెట్టడమేకాక, చెత్త కుప్పలలో ఉండాలని బహుశా అయన భావించిన కొన్ని పాత కారులను కూడా ధ్వంసం చేసినది

"నగరంలో కిటికీ నచ్చని ప్రతి వస్తువును ఆ దయ్యం తగులబెట్టనిలదనడంలో ఎటువంటి సందేహం లేదు. మనుషులెవరినీ హాని మార్చక ముందే దానిని పట్టేయాలి" అన్నాడు ఒక డిటెక్టివ్.

## జడ్చర్లలోకి డరగార్డన్ పాఠశాల

(ఆంధ్రభూమి విలేకరి)

జడ్చర్ల ఆగస్టు 20

ఆగస్టు 17వ తేదీన జడ్చర్లలో శ్రీమతి జి డి కురేషి, రాయల్ ఇంగ్లీష్ మీడియం కిండర్ గార్టన్, ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ జి డి కురేషి అధ్యక్షత వహించారు. జడ్చర్ల కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, శ్రీయుతులు కె. వి రెడ్డి, కొత్తా కేశవులు రంగారావు ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. శ్రీ శాస్త్రి వందన సమర్పణ చేశారు. ఈ పాఠశాలా శ్రీ గుజ్జాబిశ్వనాథం అధ్యక్షతన నడుస్తున్నది.

# అమనగల్ సమితిలో సాంద్రవ్యవసాయ పథకం

మహబూబ్‌నగర్, ఆగస్టు 20

అమనగల్ పంచాయితీసమితి ఒకటవ స్థాయి సంఘ సమావేశము సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగినది. నిర్ణీతమైన(27) గ్రామములు ఎడుగల (8557) ఎకరాలు సాంద్ర వ్యవసాయ పథకమున కేటాయించినట్టును, ఇందు (24) నిదర్శన క్షేత్రాలు వెలకొల్పబడినట్లు తెలిపారు. ప్రత్యేక ఎరువులకై రు. 8186/- రైతులకు పంచటమేగాక ఈ కార్యక్రమంలో 24 58 ఎకరాలు జొన్న 7219 ఎకరాల అముపువంటకు రు 8226/- రూపాయల ఆముదపు విత్తనాలు పంచారని ఇందులో ఇర్విన్‌కు ప్రత్యేక కేటాయింపులు చేయబడినదని. బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ శంకరరావు సభ్యులకు తెలిపారు

### గ్రామస్వచ్ఛంద సేవాదళముల సేవానిరతి

అమనగల్ సమితి ప్రాంతమునగల (86) పంచాయితీలలో గ్రామస్వచ్ఛంద సేవాదళములు రక్షణశ్రామిక బ్యాంకుల కార్యక్రమము రేవట్ట వేటవరకు క్రమంగా (4916) (5698) మంది సభ్యులైనారు పడకల్, చుక్కాపురం, చెరుకూరు గ్రామాలలో కుంటలు సరమ్మతు కర్కల్ పహాడునందు బావులు గ్రామాల రోడ్లు భాగుచేయుట మొదలగు కార్యక్రమాలు రు. 1800/ల విలువకుపూర్తి తెసియున్నారు విశాయపల్లి గ్రామంలో మురికి కాలువలపనిలో కొంతభాగము పూర్తిచేయబడినది విద్యాదాన కార్యక్రమంక్రింద 20 గ్రామ పంచాయితీలు వయోజన పాఠశాలలను నెలకొల్పి కనిసం500మంది నిరక్షరాస్యులుగా చేయబూని ఆగస్టు 15నుండి వయోజన విద్యా కార్యక్రమం చేపట్టయున్నారు కడతాల చెరువుగూరు గ్రామాలలో రేడియో గోష్ఠి సంఘ ఏర్పాటుగమున్నది.

గ్రంథాలయ ప్రారంభోత్సవము:- కర్కల్ పహాడ్ గ్రామంలో శంకర్ రావు మండలాభివృద్ధి అధికారి ఒక గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపారు సర్పంచ్ గౌరవ్ దళపతి శ్రీ మల్లారెడ్డి మొదలగు వారి సహకారంలో రూపొందిన ఈ గ్రంథాలయం సామూహిక విద్యాకై సర్వ విధముల తోడ్పడుతుందని పథకం ఉపయోగము అవసరమని ప్రారంభకులు ప్రముఖుల నుద్దేశించి ఉద్బోధించారు.

## ఏలూరు 'పన్నుల అప్పీలు కమిటీ' రద్దు

### మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు ఆగస్టు 20

శ్రీ హరిహరిశెట్టి సూర్యనారాయణ అధ్యక్షతనఏలూరు మ్యునిసిపల్ కౌన్సిల్ ఇటీవల ఇక్కడ సమావేశమైనది. 1961 సంవత్సరంలో ఏర్పాటు చేసిన "పన్నుల అపీలు కమిటీ"ని రద్దు చేస్తూ కౌన్సిల్ తీర్మానించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 15 మంది,వ్యతిరేకంగా 13మంది వోటుచేసారు. ఈ తీర్మానం శ్రీ కరిముల్లా ప్రవేశ పెట్టారు శ్రీ జి. వెంకటేశ్వర్లు బలపరిచారు.

# గుంటూరు జిల్లా స్వర్ణకారుల సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

మంగళగిరి ఆగస్టు 20

గుంటూరుజిల్లా స్వర్ణకారుల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగిది. దీనికి శ్రీ వి. యం. బ్రహ్మాచార్యులు అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు నాయకులు శ్రీ కాళంగి వెంకటరత్నం జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ పతాక ప్రతిష్ట నిలబెట్టడానికి దేశ రక్షణకు దీక్ష స్వీకరించాలని చెప్పారు

శ్రీ తెనాలి చంద్రయా చార్యులు స్వర్ణకారుల యిబ్బందులను వివరిస్తూ ప్రభుత్వంవారు వెంటనే వారికి తగు సహాయం చేసి, కొన్ని పరిశ్రమలు స్థాపించి అందులో పని యిప్పించాలని కోరుతూ సభలో యీ దిగువ తీర్మానములు ఆమోదించబడెను

ప్రతిగ్రామ, పిర్కా, తాలూకా సంఘాలను, ఏర్పాటు చేయుటకు స్వర్ణకారుల పరిస్థితి, సంఖ్య యితర వివరములు సేకరించి సంఘాల స్థాపనకు అర్హులైనదిగా శ్రీ తెనాలి చంద్రయా చార్యులను ఏర్పాటు చేయుదున్నాము

శ్రీ తెనాలి చంద్రయా చార్యులు నాయకత్వమున కొందరు జట్టుగా ప్రతి గ్రామములో సంఘములు స్థాపించుచూ పాదయాత్రగా హైదరాబాద్ వెళ్లి ప్రభుత్వం వారికి వారి యిబ్బందులు నివేదించి తగు సహాయము పొందుటకు 22-8-62 నుంచి పాదయాత్ర జరుగుట నిశ్చయమైనది

అఖిల భారత జాతీయ స్వర్ణకారుల సంఘమును స్థాపించుటకు అన్ని జిల్లా సంఘములను ఏర్పాటుజేసి దేశానికంతా ఒక సంఘాన్ని ఏర్పాటుకు కృషి జేయవలెనని తీర్మానించారు

శ్రీ కె బసవాచార్యులు అభివందన సమర్పణతోను జాతీయగీతముతో సభ ముగింపు కావబడినది.

## ఖమ్మంలో చర్చాగోష్ఠి

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, ఆగస్టు 20

భారత సాహిత్య కళా పరిషత్ అధ్యక్షుడు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతన జియోట్యుటోరియల్ శాలే జిల్లా ఆగస్టు 15వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ముస్లిం మతస్థుల తరపున చర్చాగోష్ఠి జరిగింది.

ఈ గోష్ఠి కార్యక్రమాన్ని శ్రీ నిశాందర్ మోసిన్ నిర్వహించారు జిల్లాలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 200 మంది ప్రతినిధులు చర్చాగోష్ఠికి హాజరయ్యారు. జిల్లాలోని ప్రముఖులు, పండితులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

శ్రీయుతులు కవిరాజ్ మూర్తి, మహమ్మద్ ఖాదిర్ అలి, మహమ్మద్ అబుల్ అలీమ్, పండిట్ రామ్‌కిషోర్, సికందర్ మోసిన్ ఈ అత్యవసర పరిస్థితిలో జాతీయ సమైక్యత ఉండాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు. మాతృదేశ సంరక్షణార్థం మన మంతా త్యాగాలు చెయ్యాలని వారు ఉద్బోధించారు

గోష్ఠికి అధ్యక్షత వహించిన శ్రీ హీరాలాల్ మోరియా మన ప్రభుత్వం కులమత విభేదాలను పరిగణించకుండా పౌరులందరికీ సమాన అవకాశాలను కల్పించిందన్నారు.

గోష్ఠి ముగిసిన తరువాత వారు కొన్ని తీర్మానాలను చేసారు. ముస్లింలు నెహ్రూ నాయకత్వాన నడుస్తున్న ప్రభుత్వం వల్ల పూర్తిగా సంతృప్తి చెందారనీ, ప్రభుత్వ విదేశ విధానాలను రక్షణ కృషిని అభివృద్ధి కార్యక్రమాలను ఆమోదించారనీ పైకా దురాక్రమణను ద్వేషిస్తున్నారనీ, కాశ్మీరు ఇండియాలో అంతర్భాగంగా పరిగణిస్తున్నారనీ, డాక్టరు జాకీర్ హుస్సేన్‌ను ఉపరాష్ట్రపతిగా నియమించుటకు హర్షిస్తున్నారనీ. వారు తమ తీర్మానంలో పేర్కొన్నారు

ఉర్దూ మాట్లాడేవారు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో ఉర్దూను రాష్ట్ర స్థాయిలో అధికారభాషగా చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానం చేసారు.

# నవీపేట ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం

నవీపేట, ఆగస్టు 20

నిజామాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ కె వి నటరాజన్ ఆగస్టు 18వ తేదీన నవీపేట నూతన ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ఈ పాఠశాలను లంబాడీ తండాలు, మాజీ వుద్యోగులు, ప్రజల విరాళాలతో వారి బాలనీలో బి. డి 2. ఇంజనీరింగ్ సూపర్ వైజర్ శ్రీ డి రామారావుల సహకారంతో నిర్మించారు. ఈ ప్రాంతంలో పాఠశాల సహకారంలో పాఠశాల లేకపోవడంవల్ల దాదాపు 40 మంది పిల్లలకు విద్యాసౌకర్యం లేకపోయింది, ఇప్పుడు వారి నందరినీ నిర్బంధ విద్యాపథకంక్రింద ఈ ఈ పాఠశాలలో చేర్చుకున్నారు.

జిల్లాపరిషత్ కార్యదర్శి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖాధికారి, పంచాయితీసమితి అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరయ్యారు,

కలెక్టరు, జిల్లాపరిషత్ కార్యదర్శి చెనుకబడిన జాతులవారికి మాజీ ఉద్యోగులపిల్లలకు ప్రభుత్వం ఇస్తున్న వివిధ సౌకర్యాలను వివరించి. వాటిని సరిగా వినియోగించుకోమని ఉద్బోధించారు విద్యయొక్క ప్రాముఖ్యాన్ని వివరించి పిల్లల నందరినీ పాఠశాలలకు పంపాలని సలహా ఇచ్చారు. పంచాయతీ సమితి సహకారంతో పాఠశాలలకు భవనాన్ని నిర్మించుకోమని సలహా ఇచ్చారు.

బ్లాక్ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ షేక్ కమల్ వినోద ప్రదర్శనాలు ఏర్పాటు చేశారు

కలెక్టరు లంబాడీలపిల్లలకు పుస్తకాలు బహుకరించారు లంబాడీలు మాజీ వుద్యోగులు రక్షణనిధికి 75 రూపాయలు సమర్పించారు.

## వేములవాడలో ప్రకృతి చికిత్సాలయం

వేములవాడ, ఆగస్టు 20

ఈ నెల మొదటివారంలోనే వేములవాడ శ్రీమేశ్వరవీధిలో "ఆరోగ్యసదనం" అను పేర ప్రకృతి చికిత్సాలయాన్ని ప్రారంభించారు దీనినిర్వాహకులు శ్రీ చొప్పకట్ల చంద్రమౌళి "ప్రగతి" అను పత్రిక వైద్యసారస్వత మాస పత్రికను కూడా వెలువరిస్తున్నారు "ప్రగతి" ప్రారంభ సంచిక యీ నెల 6వ తేదీన వెలువడింది.

## దొమ్మాట సర్పంచ్‌పై ఎన్నికల పిటిషన్ కొట్టివేత

సిద్దిపేట, ఆగస్టు 20 (స్వ.వి)

దొమ్మాట పంచాయితీ ఎన్నికలలో ప్రస్తుత సర్పంచ్ శ్రీ గురవారెడ్డి అనినిమార్గాలు అవలంబించి ఎన్నికై వారంటూ పూర్వ సర్పంచ్ శ్రీ కృష్ణమూర్తి పెట్టిన ఎన్నికల పిటిషన్‌ను సిద్దిపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు 16వ తేదీనాడు కొట్టివేశారు శ్రీ కృష్ణమూర్తి ప్రవేశ పెట్టిన సాక్ష్యం నమ్మదగినదిగా లేదని అంటూ మేజిస్ట్రేటు శ్రీ గురవారెడ్డికి పిటిషనర్ ఖర్చులు చెల్లించుకోవలసినదిగా ఆదేశించారు

## ఈ నెల 25వ తేదీన గురునానక్ జయంతి

హైదరాబాద్, ఆగస్టు 20 (ఎ ఎన్.ఎస్)

ఆగస్టు 25వ తేదీనశాలాబాపురణ్ దాస్ మఠంలో గురునానక్ జయంత్యుత్సవాలను జరుపుతారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేస్తున్న సమావేశంలో వివిధ మతాల వక్తలు గురునానక్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉపన్యసిస్తారు

మౌలానా సయ్యద్ షాహిల్లీ అల్లా హుసైన్, జ్ఞాన్ కృపాల్ సింగ్ చౌధురి ముబారక్ అలీ పండిట్ శ్రీ రామ్‌శర్మ మౌలానా అబుల్ ఖాదర్, సర్దార్ సింగ్ మొదలైనవారు ఈ సమావేశంలో ఉపన్యసిస్తారు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసినకవి సమ్మేళనంలో శ్రీయుతులు కేవల్ కృష్ణన్ రామ్‌లిమాయాజీ, సర్దార్ రాంసింగ్ జీ పాల్గొంటారు.

# మీర్ ఆలమ్‌మండిని కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20

నగరంలో ప్రధాన కూరగాయల మార్కెట్టుగా పేరు పొందిన "మీర్ ఆలంమండి" పారిశుద్ధ్య పరిస్థితి భయంకరంగా ఉన్నదన్న అభిప్రాయాన్ని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శ్రీ అజిత్‌సింగ్ వ్యక్తంచేశారు.

ఈ మండికి లైసెన్సు లేదని ఇది పైవేటు వ్యక్తుల స్వంత ఆస్తిగా ఉన్నదన్నారు. లైసెన్సు తీసుకొని మండిలో అవసరమైన పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయవలసిందని సూచిస్తూదాని పరిశీలన వర్గానికి ఒక నోటీసును జారీచేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలోని మాలిన్యాన్ని తొలగించుకుభవనచదానికి ప్రత్యేక సిబ్బందిని నియమించవలసిందని ఈ కార్యక్రమం నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తాన్ని మీర్ ఆలం మండి పాకిత వర్గంనుంచి వసూలు చేయవచ్చనిదని ఆరోగ్య శాఖాధికారికి ఉత్తర్వులు ఇచ్చామని, కార్పొరేషన్ కమీషనర్ తెలిపారు, 'మండి'ని కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్పొరేషన్‌లోని ప్రతిపక్షాలకు చెందిన పెక్కుమంది సభ్యులు నిన్నటి సమావేశంలో 'మండి' పరిస్థితులను గురించి అడిగిన ప్రశ్నలకు జవాబుగా కమీషనర్ అజిత్‌సింగ్ ఈ ప్రకటనచేసారు మీర్ ఆలం మండి ఆరోగ్య పరిస్థితులను గురించి నిన్నటి సమావేశంలో సభ్యులు ప్రస్తావించే సమయంలో సమావేశపు వెలుపల మండి వ్యాపారుల ప్రతినిధులు తమకు మేలుజరగాలన్న నినాదాలు చేసారు. డిప్యూటీ మేయర్ శ్రీ జయచారి మాదనపై కార్పొరేషన్ స్థాయీ సంఘ అధ్యక్షులు మండి వ్యాపారస్థుల ప్రతినిధులను కలుసుకొని వారి ఇబ్బందులు సమస్యలనుసానుభూతితోపరిశీలించటము జరుగుతుందని హామీయిచ్చారు. నిన్న ఉదయం నగర మేయర్ రాణి కుముదినీ దేవి, కమీషనర్ శ్రీ అజిత్ సింగ్, తదితర అధికారులతో కలసి మీర్ ఆలం మండికి వెళ్లి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.

నగర మేయర్, కమీషనర్, కార్పొరేషన్ అధికారులు మండి ప్రాంతాలలో పర్యటిస్తున్నారన్న విషయం ఏదో విధంగా వుంటే బయటికి పొక్కిందని కార్పొరేషన్ సిబ్బంది ఈ సందర్భంతో మండిని కొంతశుభ్రంగా ఉంచేందుకు ప్రయత్నించారనికమీషనర్ శ్రీఅజిత్ సింగ్ తమప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఇంత ప్రయత్నం జరిగినా ఆప్రాంతాలలో చెత్త మట్టికుప్పలు పరచుకొని ఉన్నట్లు తమకంట పడిందని. కొన్నిచోట్ల ఒక అడుగుఎత్తున మట్టి పేరుకొని ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

నగరంలో లైసెన్సులులేని మండీలు అధికసంఖ్యలో ఉన్నాయని వీటివ్యవహారం కార్పొరేషన్‌కు ఒక క్లిష్టసమస్యగా రూపొందిందని కమీషనర్ తెలిపారు. లైసెన్సులులేని మండీలు 14 వున్నవి. వీటిని క్రమబద్ధంచేయడానికి వీలుగాకొన్ని ప్రతిపాదనలను ఈయన సమర్పించారు.

సమావేశంలో కమీషనర్ ఈ ప్రకటనచేయడానికిముందు మజ్లిస్ సభ్యుడు సయ్యద్ సిరాజుద్దీన్ మండిపరిస్థితిని ప్రస్తావించారు. కాంగ్రెసుసభ్యుడు శ్రీ సత్యనారాయణశాస్త్రి ఈ సందర్భంలో మాట్లాడుతూ కార్పొరేషన్ వర్క్స్ కమిటీ అనేక పర్యాయములు ఈ అంశాన్ని పరిశీలించి మండి స్వాధీనం చేసుకోవలసిందని కార్పొరేషన్‌కు సిఫార్సు చేసిందన్నారు.

ఈ అంశంపై తాముకూడ ఆయా సందర్భాలలో తీర్మానాలను ప్రతిపాదించామని అయితే ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకొన్నట్లు తోచటంలేదన్న అభిప్రాయాన్ని ఐక్య ప్రజాసమితి సభ్యుడు శ్రీ జగజ్జీవన్ ప్రసాద్ పైప్రశ్నలో వెల్లడించారు.

## ఏలూరు ఆదర్శ హిందీ విద్యార్థి సమ్మేళనం

ఏలూరు, ఆగస్టు 20

(ఆంధ్రభూమి విలేకరి)

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఏలూరు అర్బను బ్యాంకు భవనంలో శ్రీ పైండా వెంకటరత్నం అధ్యక్షతన ఆదర్శహిందీ విద్యాలయ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. దేశరక్షణకు ఎట్టి త్యాగమైనా చేసెదమని హిందీవిద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు. ఆదర్శ హిందీ విద్యాలయాల పేరును ఆదర్శరత్న హిందీ విద్యాలయంగా మార్చుకున్నట్లు హిందీ కార్యకర్తలు తెలిపారు. సర్వశ్రీ బయ్యన రంగారావు, వెంకటాచార్యులు, విజయలక్ష్మి, శ్రీనివాసరావు బి. వి. సత్యపాండు, మొదలగు హిందీ కార్యకర్తలు ప్రసంగించారు.

# ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధికివివిధశాఖల మధ్య సహకారం

## ప్రణాళికా పరిశీలక బృందం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 20

ఇటీవల వివిధ రాష్ట్రాలలో పర్యటించినప్రణాళికారచనసంఘంశాలూకు పరిశీలన బృందాలు రాష్ట్రాలలోసృష్టించబడిన ఇరిగేషన్ సౌకర్యాలను త్వరగా అభివృద్ధి పరచటానికి తత్సంబంధమైన శాఖల మధ్య సన్నిహితసహకారం వుండవలసిన అవసరముందనితెలిపామని కేంద్ర విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావ్. మొన్న లోక్‌సభలో తెలిపారు.

రాష్ట్రస్థాయిలోను, ప్రాజెక్టుస్థాయిలోను, స్థానికంగాను సూచించబడే అధికారులు వివిధ సంస్థలమధ్య సమర్థతతో సహకారాన్ని పాటించే బాధ్యత యివ్వబడినప్పుడు రాష్ట్రస్థాయిలోను. జిల్లాస్థాయిలోను మొదలైన స్థాయిలలో దేర్పాటు చేయబడే ఇరిగేషన్ అభివృద్ధి సంఘాలు అధికంగా ప్రయోజనకారి అవుతాయని అభ్యంతరాలు భావించాయని గూడా ఆయన చెప్పారు

పంటకాలువల నిర్మాణానికి అవసరమైన చట్టాలు చాలా రాష్ట్రాలలో చేయబడినప్పటికి, పంట కాలువలకు భూమి సేకరణ సమస్య అందుకు తగిన నిధులను దేర్పాటు చేయటమన్న దానిని కొన్ని రాష్ట్రాలలో యింకా పరిష్కరించవలసి వున్నదని మంత్రి అన్నారు. అందుమూలముగా పంట కాలువల నిర్మాణం ఆగకుండా చూడడం, అందుకు సంబంధించిన వ్యాపకాల సంబంధమైనట్టి, ఆర్థిక సంబంధమైనట్టి దేర్పాట్లను త్వరగాచేయటం ఈ బాధ్యత రాష్ట్రాలదై వుంది. పరిశీలక బృందాల నివేదికలు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడినాయి.

శ్రీ హెచ్.దాజ్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ మంత్రి ఈ సమాచారాన్ని తెలిపారు.

## స్కూళ్ళలో నీతిశాస్త్ర బోధన

### అస్సాం బీహార్ తప్ప అన్ని రాష్ట్రాలు అంగీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి.టి.ఐ)

పాఠశాలల్లో మత, నీతి శాస్త్రాల బోధనకు శ్రీ ప్రకాశ సంఘం వారు చేసిన సిఫారసులను అమలు పరచటానికి అస్సాం, బీహార్ రాష్ట్రాలు తప్ప మిగిలిన రాష్ట్రాలన్నీ అంగీకరించాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ శ్రీమాలీ నేడు రాజ్య సభలో శ్రీ వి. ఎం. ఖుర్షీయాకు తెలియజేసారు.

ఇతర అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రత్యక్షంగా మత బోధనకు, నైతిక బోధనకు వత్యాసం ఉండేటట్లు చేసామని ఆయన తెలియజేసారు.

## ఆంధ్రప్రదేశ్ నుంచి బియ్యం 

# రాష్ట్రం నలుమూలలా స్వాతంత్ర్య దినోత్సవాలు

## షాజినాయత్‌గంజ్

షాజినాయత్‌గంజ్ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో స్వతంత్రదినోత్సవం వైభవంగా జరిపారు. ఉదయం 6-30 గంటలకు ప్రభాత్‌ఫేరీ జరిపారు. 8-30 గంటలకు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ పతాకావిష్కరణ చేసారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణుగోపాలాచారి వందన సమర్పణ చేసారు. అనంతరం బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు.

## అలియాబాదు

అలియాబాదులోని నీలకంఠశాలానికేతనంలో గురుబాధ్ ప్రసాద్ సత్సేనాపతాకావిష్కరణ జరిపారు. వైజా దుర్మార్గణ ఫలితంగా దేశములో నర్పడిన క్లిష్ట పరిస్థితిని వివరిస్తూ, దేశములోని ప్రతిపౌరుడు దృఢసంకల్పంతో తమ విధులను ప్రశమంగా నిర్వహిస్తూ అవసరమైతే దేశముకోసం తమ జీవితాలను అర్పించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. బి. కృష్ణయ్యందు రెడ్డి శ్రీ. మురళీధరరెడ్డి, నరసింహారెడ్డి; జస్టీదర్ మొదలగు విద్యార్థులు స్వాగతాలను చదివారు.

అత్తాపూటలో వెగ్గి బాగికి శ్రీ పి. యాదిరెడ్డి బహుమతులను పంచిపెట్టారు, బాలకు మిఠాయి పంచిపెట్టిన అనంతరము కార్యదర్శి శ్రీ వి. పుల్లారెడ్డి కృతజ్ఞతాభివందన సమర్పించారు.

## విజయవాడ

విజయవాడ ప్రజాసోషలిస్టు పార్టీ కొత్తపేట శాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ రామాల ఎల్లారావు అధ్యక్షత వహించారు ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ పట్టణ పార్టీ కార్యదర్శి జాక్టరు డి. అత్మారావు ప్రసంగించారు.

## భద్రాచలం

భద్రాచలం ఆగస్టు 20 (స్వ.వి)

జిల్లా ఆటవీ శాఖ కార్యాలయంలో, జిల్లా ఆటవీ శాఖ ఆఫీసరు శ్రీ టి. సి. శేషవరావు జండా ప్రతిష్ఠ చేసారు. గ్రామ పెద్దలు, ఉద్యోగస్థులు హాజరైనారు.

స్థానిక వైద్యాలయంలో డాక్టర్ రాధాకృష్ణమూర్తి జండాను ఎగురవేసారు.

స్థానిక సబ్‌కలెక్టరు ఆఫీసులో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో అన్ని పాఠశాలల బాలబాలికలు, గ్రామస్థులు ప్రభుత్వోద్యోగులుకూడా స్థానిక డిప్యూటీ కలెక్టరు శ్రీ జి. వెంకటరెడ్డి జండాను ఎగురవేశారు. తరువాత పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

సాయంకాలం స్థానిక బహుళార్థక పాఠశాల ఆవరణలో బహిరంగసభ జరిగింది. స్థానిక డిప్యూటీ కలెక్టరు శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

## నేదునూర్

నేదునూర్, ఆగస్టు 20

హైదరాబాదుజిల్లా నేదునూరు గ్రామంలోని జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో 15వ తేదీఉదయంవంతివర పతాకావిష్కరణ జరిగింపుతో ఉత్సవం ప్రారంభమైనది బాలబాలికలు ఉపాధ్యాయులు గ్రామపెద్దలు పాల్గొన్న ఈ ఊరేగింపు గ్రామస్థులను స్వాతంత్ర్య గీతములతో మేల్కొలిపి పంచాయతీ కార్యాలయానికి కొనివచ్చిన అక్కడ జాతీయగీతం జరిగినది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. టాచార్య పతాకారోహణ గావించారు. బహిరంగసభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహోపాధ్యాయులైన శ్రీయుతులు కె. వెంకటనర్సయ్య మహబూదీన్ జాతీయసమగ్రత గురించి ఉపన్యసించారు. సహోపాధ్యాయులు శ్రీ తిరుపతి నరహరిరావు కార్యక్రమం నడిపారు, బాలబాలికలమధ్య జాతీయ గీతములపోటీ జరుపబడినది. క్రీడలు నృత్యము మొదలగు పోటీలలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసంస్థల సహపాఠ్యాధ్యక్షులగు శ్రీ కాసుల ఎల్లారెడ్డి బహుమానములు పంచిపెట్టారు సభ గెలిచి ఉపాధ్యాయులు శ్రీ పాపారెడ్డి కృతజ్ఞతలను సమర్పించారు

బాలబాలికలకు మిఠాయిలుపంచిపెట్టారు. యువజన సంఘము పాఠశాల విద్యార్థుల మధ్య బాలీ బాల్ పోటీ జరిగింది.

## అమనగల్

అమనగల్ గ్రామములోని 12 ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవం ఉత్సాహపూరితంగా జరుపుకొన్నారు బాలబాలికలకు మిఠాయి పంచారు దళపతి శ్రీ అచ్చిరెడ్డి అధ్యక్షతలో సుమారు రు 100 విలువగల రోడ్లు పని స్వచ్ఛంద సేవాదళ కార్యకర్తలు చేశారు. మండలాధికారి శ్రీ శంకర్ రావ్ అధ్యక్షతలో సమితి ఉద్యోగులు శ్రమదాన చేశారు. గ్రామ పంచాయతీలో శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షతన బహిరంగ సభలో శ్రీయుతులు యాతగిరిశర్మ ఏలిశామ్ కేస్; సీశాస్; యాదయ్య అచ్చిరెడ్డి గారలు ఉపన్యసించిరి. అత్యవసర పరిస్థితిని గురించి సమితి పౌరుషక వ్యవస్థాపకులు బి. విశ్వం గ్రామ సేవకుడు శ్రీ కామోదర్ సభ్యుల సుద్దేశించి ప్రసంగించారు, రాజకీ "దేశభక్తి" పాటిక "అల్లరి బాలుడు అను పాటికను బాలబాలికలు విడివిడిగా ప్రదర్శించారు.

సమితిలో 35 గ్రామపంచాయతీలలో ఈ సందర్భంలో పరోపకార పాఠశాలలు ఏర్పాటు చేశారు సమితి ప్రోత్సాహం ప్రతి చోట స్వాతంత్ర్య దినోత్సవం దిగ్విజయముగా ఆనందోత్సాహములతో జరుపుకొన్నారు.

## అల్లాదుర్గం

అల్లాదుర్గం పంచాయతీసమితి కార్యాలయంలో ఈనెల 15వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. సమితి అధ్యక్షులు శ్రీ మొర్తాట హనుమయ్య స్థానిక మహిళామండలికి, సహకార కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. అల్లాదుర్గం బ్లాక్ అభివృద్ధిశాఖాధికారికడులూరులో మధ్యాహ్న భోజన కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

## సిద్దిపేట కళాశాల

కళాశాలాధ్యక్షులు శ్రీయుత నందిపాడ కృష్ణమూర్తి జాతీయ పతాకం ఎగురవేశారు. జాతీయగీతం బృందగానంతోపాటు కళాశాల అధ్యాపకులు ఎస్. సి. వి. విద్యార్థులు వందన సమర్పణ గావించారు. శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ "ఈ నాటి విద్యార్థులకు స్వాతంత్ర్య సమర చరిత్రలో పాల్గొనే అవకాశం లేక పోయినదని, ఈ నాడు స్వాతంత్ర్యసంరక్షణ సమరంలో సంపూర్ణావకాశం కలిగినదని; ఈ అవకాశాన్ని పురస్కరించుకొని దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలువగల పేరు సంపాదించుకొనవలెనని ఉద్బోధించారు.

కళాశాల విద్యార్థులు ఆటలు పాటలు ఇతర వినోద కార్యక్రమాలతో ఉత్సవం జయప్రదం గావించారు.

## నవీపేట

నవీపేట పంచాయితీ సమితివారు ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాలల పిల్లలు గ్రామ మంతా ఊరేగింపు జరిపారు పంచాయతీ సమితి కార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణోత్సవానికి అనేకమంది అధికార అనధికార ప్రముఖులు హాజరయ్యారు. బి. డి. ఓ శ్రీ వై. ఎం. నరసింహాచారి పతాకావిష్కరణచేసి, ప్రజానికి సందేశాన్ని తదిపారు. పిల్లలకుమిఠాయి పంచిపెట్టారు. సాయంత్రం బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

## శంకరపల్లి

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శ్రీ. వి. రాములు జాతీయ పతాకం ఆవిష్కరించారు. సెహూర్ మైదానంలో జరిగిన సమావేశంలో వర్తకసంఘం అధ్యక్షులు శ్రీ మిర్యాల ఈశ్వరయ్య జాతీయపతాకావిష్కరణం జరిపారు ప్రభుత్వకార్యాలయాలపైన విద్యాసంస్థలపైన జాతీయపతాకాన్ని ఎగరవేశారు. గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జనందోత్సాహాలతో ప్రజలు జరుపుకున్నారు.

## కొత్తగూడెం

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఈ నెల 15వ తేదీ ఉదయం కొత్తగూడెంలోని వివిధ పెట్లు, శాఖలలో జాతీయపతాకాల ఆవిష్కరణ జరిగింది. స్టేడియం మైదానంలో, సింగరేణి కాలరీల ఆడిషనల్ జనరల్ మేనేజరు శ్రీ ఎల్. ఆర్. శర్మ త్రివర్ణ పతాకాన్ని ప్రతిష్ఠించారు. సాయింత్రం స్థానిక పంచాయతీ సమితి విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యాన పొంపృతిక కార్యక్రమాలు జరిగాయి.

సెయింట్ మేరీస్ గరల్స్ హైస్కూలులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో స్థానిక విద్యాసంస్థల విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. స్టేడియం మైదానంలో స్కౌట్లు, గైడ్లు విన్యాసం రామచంద్ర హయ్యర్ సెకండరీ స్కూలులో కవి సమ్మేళనం జరిగాయి. జయా ఫొనెటిక్ ఇన్‌స్టిట్యూట్‌లో శ్రీ ఎం. ఎస్. ఎడ్విన్ జాతీయ జండాను ఎగురవేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఈ నెల 15వ పట్టణ పౌరులు ఊరేగింపు జరిపారు. డివ్యూటీ కలెక్టర్ శ్రీ టి. వెంకటరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొండ రెగలువారు నివసించే ప్రాంతాలలో కూడా స్వాతంత్ర దినోత్సవాలు భారీ యెత్తున జరిగాయి.

## తణుకు

స్థానిక ఉషా సేల్సు డివిజన్‌లో ఈ నెల 15వ తేదీ ఉదయం త్రివర్ణపతాకావిష్కరణ జరిగింది. తర్వాత పిల్లలకు మిఠాయిని బహూకరించారు. జిల్లా మున్సిఫ్ కోర్టు భవనాలపై ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ శ్రీ ఐ. పాండురంగారావుజాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు ఈ సందర్భంలో జరిగిన సభలో పట్టణ న్యాయవాద సంఘ సభ్యులు శ్రీయుతులు టి రామచంద్రరావు, వి. విశ్వేశ్వర రావు, శ్రీమతి వై. భానుమతి ప్రభృతులు ప్రసంగించారు. సభకు హాజరైన ప్రముఖులలో అడిషనల్ డిస్ట్రిక్టు మున్సిఫ్, జుడిషియల్ మేజిస్ట్రేట్ కలెక్టరు

తణుకు క్లబ్‌లోను, రోటరీ క్లబ్‌లోను రంగారాయ క్లబ్‌లోను స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలుజరిగాయి.

## చిద్రుప్ప

మెదక్ జిల్లా చిద్రుప్ప గ్రామంలో స్వాతంత్ర్యదినోత్సవం అతివైభవంగా జరిగింది.

ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు.

## ఏలూరు

ఆంధ్రప్రదేశ్ జాతీ గ్రామోద్యోగ బోర్డు పశ్చిమ గోదావరిజిల్లా ప్రధాన కార్యాలయంలో శ్రీ వక్కా పల్లేశ్వరరావు గ్రూపు ఏరియా అర్గనైజరు పూజచేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. సమావేశంలో శ్రీ వక్కా పల్లేశ్వరరావు బోర్డు పాండురంగశాస్త్రి. అశాంతి మల్లి భాగ్యస్వామి శ్రీ గోపాలరావు స్వాతంత్ర్యాన్ని గూర్చి జాతీ విశిష్టతను గూర్చి ప్రసంగించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.

ఏలూరు గాంధీనగరం మాధ్యమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ పుల్లాభొట్ల శ్రీ రామమూర్తి శ్రీమతి ఈదర సుబ్బమ్మాదేవి మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అయ్యగారి శంకరరావు వారి వారి స్కూళ్ళలో జాతీయ పతాకాలు ఎగురవేసి, పిల్లలకు మిఠాయి పంచి, ప్రస్తుత దేశపరిస్థితులు, విన్న పెద్దలయొక్క కర్తవ్యం విద్యార్థులకు బోధచేశారు.

## ఉద్బోధించారు.

శ్రీ పతిరాజు వెంకట సుబ్బారావు, శ్రీ కాటూరు వెంకట సుబ్బారావు డాక్టర్ ఎ. పి. రంగా డాక్టరు వల్లభుని బాగేశ్వరరావు ప్రసంగించారు.

చికిత్సాలయ మేనేజరు శ్రీ అకుల కృష్ణారావుగారి వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైంది.

## చిన కొండూరు

చినకొండూరు ఆగస్టు 20

చినకొండూరు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. సాయంత్రం పాఠశాల బాలబాలికలు వినోద ప్రదర్శనలు జరిపారు. చేటుపల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అనంతరెడ్డి బహుమతి ప్రదానం చేసారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. ప్రధానోపాధ్యాయులు వందన సమర్పణ చేశారు

## సవీపేట

నవీపేట పంచాయితీ సమితివారు ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాలల పిల్లలు గ్రామ మంతా ఊరేగింపు జరిపారు పంచాయతీ సమితి కార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణోత్సవానికి అనేకమంది అధికార అనధికార ప్రముఖులు హాజరయ్యారు. బి. డి. ఓ శ్రీ వై. ఎం. నరసింహాచారి పతాకావిష్కరణచేసి, ప్రజానికి సందేశాన్ని తదిపారు. పిల్లలకుమిఠాయి పంచిపెట్టారు. సాయంత్రం బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

# వెనుకబడిన తరగతుల ప్రభుత్వోద్యోగులకు సౌకర్యాలు

## కొనసాగించడం అవసరమని శ్రీ బొజ్జం నరసింహులు అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 20 (ఎ.ఎన్.ఎస్)

వెనుకబడిన తరగతుల ప్రజలకు సహాయముదేవే సందర్భంలో అనుసరిస్తున్న ఆర్థిక మాత్రమును తిరిగి మార్చు దేవి నిర్వర్తన చేయాలనే నిర్ణయమును ప్రభుత్వం బాయిదా వేసినందుకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సంక్షేమ సంఘాధ్యక్షులు శ్రీ బొజ్జం శ్రీరాములు ప్రభుత్వచర్యను ప్రశంసిస్తూ ఒక ప్రకటన చేశారు. వెనుకబడిన జాతుల ప్రజలపిల్లలకు విద్యార్థివేతనములు యితర సౌకర్యములు మామూలు వద్దతిలోనే అమలు జరుగుతూంటుని.

వెనుకబడిన తరగతులకు చెందిన ప్రభుత్వోద్యోగుల ప్రమోషనులు మొదలైన యితర సౌకర్యములను ప్రభుత్వం రద్దుచేయటం వివేకవంతమైన పనిగాదని శ్రీ బొజ్జం నరశిములు పై ప్రకటనలో తెలిపారు సహజంగా ఆర్థిక బలహీనతకు గురియైన వెనుకబడిన తరగతుల ప్రజలను యింకా బలహీనపరచకుండా వారికి పటిష్టతను కలిగించడానికి ప్రభుత్వం దోహదం చేయాలనీ ఆయన అన్నారు.

# మంగళగిరి విభజనకు మండల కాంగ్రెస్ కార్యవర్గ సిఫార్సు

మంగళగిరి, ఆగస్టు 20

మంగళగిరి మండల కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం సంఘ అధ్యక్షులైన శ్రీ జక్కా వెంకటరత్నం అధ్యక్షతక్రింద సమావేశమై మంగళగిరి పంచాయతీని రెండు యూనిట్లుగా విభజించి, పట్టణాభివృద్ధిని, ప్రజాభివృద్ధిని, ప్రజాహితములను, పట్టణము గ్రామీణ మధ్యతరగతి కార్మికులని దృష్టియందుంచుకొని రెండు పంచాయతీలుగా ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

# భార్యను హత్యచేసిన నేరంపై యావజ్జీవఖైదు

## ఏలూరు అడిషనల్ సెషన్స్ జడ్జి తీర్పు

ఏలూరు, ఆగస్టు 20

రాపాక పూర్వస్థుడు మల్లాకూర్యరావు అనే వ్యక్తి తన భార్య శీలాన్ని శంకించి హత్య చేసాడనే నేరంపై యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఏలూరు అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ నయ్యద్ ఫిరాసద్ హుసెనీ, తీర్పు చెప్పారు.

# ఇండియాలో అమెరికన్ శరీర నిర్మాణ శాస్త్రవేత్త అనుభవాలు

## డాక్టర్ వార్టన్ యంగ్ వివరణ

మద్రాసు, ఆగస్టు 20

మద్రాసు, గత రెండు సంవత్సరాలుగా తిరువనంతపురం (కేరళ) విశ్వవిద్యాలయంలో అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ కార్యక్రమం క్రింద విజిటింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ వార్టన్ యంగ్ త్వరలో స్వదేశానికి తిరిగి వెళ్ళి హార్వర్డ్ విశ్వవిద్యాలయం వైద్యకళాశాలలో తమ పూర్వ ఉద్యోగం స్వీకరించనున్నారు.

ఈ రెండేళ్లు ఇండియాలో ఉండి పని చేయటం తన కెంతో "ఉత్తేజకరంగా" ఉన్నదన్నారాయన. ఆయనకు ఈ దేశంలోని సహచరులు అపూర్వమైన సహకారాలు చేసి గౌరవించారు కూడా. ఇటీవల మద్రాసులో జరిగిన చెవి, ముక్కు, గొంతు వైద్యుల శాస్త్రీయ సమావేశ సందర్భంలో ఆయన చేసిన తోడ్పాటు స్మారక ఉపన్యాసాలు ప్రశంసా చిహ్నాలుగా స్వీకరించి సమ్మానించారు.

చెవి వ్యాధులపై అంతర్జాతీయ ప్రామాణికులలో ఒకరగు డాక్టర్ యంగ్ ఈ ఉపన్యాసంలో, 25 సంవత్సరాల పరిశోధన ఫలితంగా చెవుడు వివయంలో కనుగొన్న ఒక కొత్త అపూర్వ సిద్ధాంతాన్ని వివరించారు.

ఇటీవలే డాక్టర్ యంగ్ ఉస్మానియా వైద్య కళాశాలలో టి. బి. అసోసియేషన్ ఎండోమెంట్ ఉపన్యాసం చేశారు.

ఈ సందర్భంలో కూడా ఆయనకు ఒక పతకంతచ్చి గౌరవించారు(శ్రవణశక్తి బధిరత్వ సమస్యలపట్ల మూతన దృక్పథం అనే విషయం మీద ఈ ఉపన్యాసం చేశారు.

గత రెండు సంవత్సరాలుగా ఆయన తన విధులు నిర్వర్తిస్తూనే తిరువనంతపురం వైద్యకళాశాలను అధునికీకరణం చేయడంతో తోడ్పడ్డారు. ఇండియాలోని వైద్యకళాశాలలో చాలావాటిని దర్శించ గలిగారు వాటిలో విద్యార్థులు అధ్యాపకుల సమావేశాలలో ఉపన్యాసాలిచ్చారు. దేశంలో పలు శరీర నిర్మాణ శాస్త్రవేత్తల సమావేశాలలో పాల్గొన్నారు.

ఇండియాలో వైద్య విద్యా బోధనను మూత్యంగా పరిశీలించిన మీదట విద్యార్థులు ఇంకా హెచ్చుగా ప్రయోగాల ద్వారా విద్యాభ్యాసం చేయవలసిరం ఉన్నదని డాక్టర్ యంగ్‌కు నమ్మకం కలిగింది 1000 పేజీల శాస్త్ర గ్రంథాన్ని తుణంగా చదవడం కంటె ఆచరణలో తెలుసుకొనడం సులభము హెచ్చు ఫలదాయకము అని ఆయన వైద్య సమావేశాలు మొదలైన వాటిలో గట్టిగా వాదించారు.

ఆయన తన పద్ధతులలో ఎంత ఆసక్తి కలిగించారంటే, గత జూన్‌లో లెనిన్‌గ్రాడ్ మెడికల్ కాలేజీలో జరిగిన గోష్ఠిలో ఒక ప్రయోగాత్మక ప్రదర్శన కూడా ఏర్పాటుచేశారు. ఈ గోష్ఠికి సుమారు 50మంది శరీర నిర్మాణ శాస్త్రవేత్తలు హాజరయారు. (అంటే ఇండియాలో ఉన్న మొత్తం శరీర నిర్మాణ శాస్త్రవేత్తలలో మూడింట రెండువంతులమంది.) ఆధునిక బోధనా పద్ధతులు చూపడానికి మిషిగన్ యూనివర్సిటీ వైద్యకళాశాల అధ్యక్షుడైన డాక్టర్ రసెల్ టి. వుడ్‌బర్న్ 100 మంది సీనియర్ వైద్య విద్యార్థుల తరగతిలో సూక్ష్మంగా, ఫలప్రదంగా శరీర శాస్త్రం బోధించారు. ఇండియాలో ఇటువంటి గోష్ఠికి ఇదే ప్రథమం భారత శరీర నిర్మాణ శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఈ పద్ధతులపట్ల చాలా సుముఖులయారు.

వుడ్‌బర్న్ పద్ధతులు ఎంత జయప్రదంగా ఉంటున్నదీ అంచనా వేయడానికి డాక్టర్ యంగ్ ప్రస్తుతం అనేక వైద్యకళాశాలలు సందర్శిస్తున్నారు. బెంగుళూరు గోష్ఠిలో పాల్గొన్న అధ్యాపకులలో చాలామంది ఆ బోధ పద్ధతులతోపాటు తమ కళాశాలలో బెంగుళూరులో జరిగినటువంటి తరగతులను విద్యార్థుల అభిప్రాయ సేకరణకు ఏర్పాటు చేయ యోచిస్తున్నారని డాక్టర్ యంగ్ చెప్పారు.

భారత శరీర నిర్మాణ శాస్త్రవేత్తలకు ఈ మూతన బోధనా పద్ధతులు సచ్చదం మాత్రమే కాక, వాటివల్ల ఇప్పటికంటె తక్కువ కాలంలో ఇంకా సమర్థులైన హెచ్చుమంది వైద్యులను తయారు చేయడానికి అవకాశం ఉన్నదని భావిస్తున్నారని డాక్టర్ యంగ్ చెప్పారు.

ఇండియాలో తన ఉద్యోగ నిర్వహణ గురించి ఆయన ప్రస్తావించి భారత శరీర నిర్మాణ శాస్త్రవేత్తలతో కలిసి పని చేయడం చాలా సరదాగా ఉత్తేజకరంగా ఉన్నదనీ, శరీర నిర్మాణ శాస్త్రబోధన పద్ధతుల అభివృద్ధికి బెంగుళూరులో జరిగిన గోష్ఠివంటి జాతీయ విస్తృత కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషపడుతున్నానని చెప్పారు.

# ఆచంట పంచాయతీ సమితి

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, ఆగస్టు 20

ఆచంట పంచాయితీ సమితిలో కొన్ని ప్రాథమిక పాఠశాలలకు భవనాల నిర్మాణానికి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు స్థాయీ సంఘం రు. 68 వేలు మంజూరు చేసింది కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయరు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఏలూరు దగ్గర కాలువపై వంతెన నిర్మాణానికి యిరువైపులా రోడ్డునిర్మాణానికి రు 60 వేలు పూలపల్లికి ఆగస్టుకు మధ్య కంకర రోడు వేయడానికి రు. 48 వేలు మంజూరు చేయడానికి కమిటి అంగీకరించింది,

# గనిగోడకూలి ముగురి సజీవ సమాధి

బైజాపా (బీహార్), ఆగస్టు 20(పి.టి.ఐ)

గత శనివారం బైజాపాకు 60 మైళ్ళ దూరంలో ఘటశిల దగ్గరగా ఉన్న మోహబలి రాగి గనులలో ఒకపొరంగంలోని పక్క గోడలుకూలిపోగా అందులో పనిచేస్తున్న ముగురు కార్మికులు మరణించారు.

# ఎగుమతుల పెంపుదలకు సర్వతో ముఖ్యమైన సలహా సంఘాలు

భారత దేశం అభివృద్ధి ప్రణాళికలు అమలు జరపడానికి పారిశ్రామిక, రక్షణ శక్తులను పెంపొందించుకోడానికి భారీ సరుకులను హెచ్చు మొత్తాలలో విదేశాలనుంచి దిగుమతి చేసుకొంటున్నది. అల్లా అని దేశ ఆర్థిక సుస్థిరతకు భంగం కలుగుతుంది కాబట్టి మన విదేశ మారక ద్రవ్య నిలవలను అరిగా వినియోగించుకోడానికి వీల్లేదు. అందువల్ల దిగుమతులకయ్యే వ్యయాన్ని ఎగుమతుల పెంపుదల రీత్యా భర్తీ చేసుకోవల్సివుంది.

దృతీయ ప్రణాళికాకాలంలో ఎగుమతుల ఆదాయపు లక్ష్యం 3700 లేక 3800 కోట్ల రూపాయలుగా నిర్ణయించబడింది. ద్వితీయ ప్రణాళికాకాలంలో ఎగుమతుల రీత్యా వచ్చిన వినలు మొత్తం రూ 3068 కోట్లు. కాల్పన ప్రణాళిక అరుకుకు ఎగుమతుల విలువ పాలుకు రూ. 1300 నుంచి 1400 కోట్లు వరకూ పెరగవల్సివుంది.

ఈ మహత్తర కార్యక్రమం నిర్వహించడానికి జాతీయావసరాలు మరుఘటకమైన కృషి జరగాలి, ఎగుమతులు పెంపొందితప్పవీలైనంత మిగులు సరుకులను ఎగుమతి చేయడానికి అవకాశంవుండదు అంటే స్వల్పకాలంలోనే దేశంలో సరుకుల వినియోగం తగ్గించుకోవాలి. ఎందువల్లనంటే ఉత్పత్తులు హఠాత్తుగా పెరుగజాలవు గనుక. విదేశ మార్కెట్లలో భారతదేశ సరుకుల గిరాకీ పెరగడానికి చర్యలు తీసుకోడం అవసరం.

## ఎగుమతుల అభివృద్ధి కృషి

ఎగుమతుల అభివృద్ధికి భారతప్రభుత్వ నిర్దిష్ట విధానం రూపొందించడం తొలి చర్య. ఎగుమతులను పెంపొందించడానికి తడవతడవకూ అనేకచర్యలు తీసుకుని, ఎగుమతుల పెంపుదల పథకాలను సరుకుల వారీగా, ప్రాంతాలవారీగా రూపొందించి అమలు జరిపారు.

అట్టి పథకాలను రూపొందించడానికి, ప్రాధాన్యక్రమంలో అమలు జరపడానికి, అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్వశాఖలో ఒక విస్తృతమైన యంత్రాంగం నెలకొల్పబడింది. కొన్ని ప్రత్యేక సరుకుల ఎగుమతి సమస్యలను ఆయా సరుకుల వ్యవహారాలుచూసే అధికారులు పరిష్కరించగా, ప్రదర్శనల నిర్వహణకు, వాణిజ్య ప్రచారానికి, ఉత్పత్తి, రకాలా ప్రోత్సాహక చర్యలు, నాణ్యం కంట్రోళ్లకు పేర్వేరుగా అర్గురు డైరెక్టర్లున్నారు, వీరుగాక విదేశ వాణిజ్య వ్యవహారాలను చూచేందుకు ఏగురు డైరెక్టర్లున్నారు. లాటిన్ అమెరికా అమెరికా, పశ్చిమయూరప్ బ్రిటను తూర్పు బరోపా దేశాలు

పశ్చిమాసియా, ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాలకు భారతదేశ ఎగుమతుల వ్యవహారాలను వారు చూస్తున్నారు.

## వర్తక వ్యవహారాల సంస్థ

భారత ప్రభుత్వం 1962 మే నెలలో వర్తకవ్యవహారాల సంస్థను నెలకొల్పింది అంతర్జాతీయ వాణిజ్యపరిశ్రమల మంత్రి ఆ సంస్థకు అధ్యక్షులు. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు, ప్రముఖ వాయకులు, ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖల సీనియరు ఉద్యోగులూ సభ్యులు. స్వదేశ విదేశ వాణిజ్యాలు సక్రమ పద్ధతులతో సత్వరంగా పెంపొందించే విషయంలో ఆ సంస్థ ప్రభుత్వానికి సలహా యిస్తుంది. ఆ సంస్థ సిఫార్సులపై ఎగుమతుల పెంపుదలకు సంబంధించిన నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడానికి వేర్వేరు సంఘాలు నెలకొల్పబడ్డాయి. ఆ సంస్థ యిప్పటికి 8 సారు సమావేశమై ఎగుమతుల పెంపుదలకుగల అడ్డంకులపై దృష్టి నికేంద్రీకరించి వాటి నివారణకు చర్యలను సూచించింది నాణ్యమైన సరుకుల ఉత్పత్తి సమస్యకూడా ఆ సంస్థ పరిశీలనలో వుంది

వివిధ ప్రాంతాలలోని ఎగుమతి వ్యాపారులకు తక్షణ సహాయం నిమిత్తం కొంచాయి. కలకత్తా, మద్రాసు కొచ్చిన్‌లలో ఎగుమతుల పెంపుదలకు అధికారులు నియమించ బడ్డారు. పైనాలుగుచోట్ల ప్రముఖ వ్యాపారులను ఆయా ప్రాంతాలలోని ఎగుమతి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ప్రభుత్వానికి సలహా యివ్వడానికి ఎగుమతుల పెంపుదల గౌరవోద్యోగులుగా నియమించారు. వీరికి రోడ్డు రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ రాష్ట్రాలలో పుత్పత్తి అయ్యే సరుకుల ఎగుమతులను అభివృద్ధి చేయడానికిగాను రాష్ట్ర ఎగుమతుల పెంపుదల సంఘాలు ఏర్పాటు చేశాయి.

## ఎగుమతుల పెంపుదల మండళ్లు

ఎగుమతుల అభివృద్ధికృషిలో ఉత్పత్తిదార్లు, ఎగుమతి వ్యాపారులు విశేషంగా సహకరించటానికి ప్రత్యేక సరుకులకు ప్రత్యేక ఎగుమతుల మండళ్లు ఏర్పాటు చేయబడ్డాయి, ఈ క్రింద సరుకులకు అట్టి ప్రత్యేక మండళ్లు పుట్టాయి బీడీగింజలు, రసాయనికాలు. వాటి అనుబంధ ఉత్పత్తులు. నూలుపస్త్రాలు, ఇంజనీరింగు సరుకులు, ఆహార ఉత్పత్తులు. తోలు, సముద్ర ఉత్పత్తులు, అభ్రకం, ప్లాస్టికు సరుకులు, టినోలియం, అక్క, పట్టు, రేయాన్ సుగంధద్రవ్యాలు, క్రీడా పరికరాలు, పొగాకు

ఈ మండళ్లు తమ ప్రాంతంలోపుత్పత్తి అయ్యే సరుకుల ఎగుమతులకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, తమ ప్రత్యక్షానుభవం వుపయోగించి, ఈ సరుకుల ఎగుమతులను పెంపొందించడానికి అవసర చర్యలను గురించి ప్రభుత్వానికి సలహా యిస్తారు. మార్కెటింగు సౌకర్యాల గురించీ, విదేశాలలో మన సరుకులకు గల గిరాకీ గురించీ, ఎగుమతి సౌకర్యాలు గురించీ, ఎగుమతి నిబంధనల గురించీ ఉత్పత్తిదార్లకూ, ఎగుమతి వ్యాపారులకూ ఈ మండళ్లు సలహా యిస్తాయి. విదేశ మార్కెట్ల పోకడలను సర్వేచేయడం, విదేశాలకు వర్తక ప్రతినిధి వర్గాలను పంపడం. వస్తుప్రదర్శనలు ఏర్పాటు చేయడం, అంతర్జాతీయ ప్రదర్శనలలో పాల్గొని భారతీయ సరుకుల విక్రయానికి ప్రచార ప్రణాళికలు నిర్వహించడం మొదలైన విధులను నిర్వహిస్తాయి.

## సలహా సంఘాలు

ఎగుమతి సామర్థ్యం హెచ్చుగా గల కొన్ని ప్రత్యేక సరుకులకు ఎగుమతుల పెంపుదల సలహా సంఘాలను ప్రభుత్వం యిటీవల నెలకొల్పింది. ఈ క్రింది సరుకులకు అట్టి సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి, చేనేత వస్త్రాలు, వజ్రాలు, ముత్యాలు 

# బొకారోకు సహాయం చేయకపోతే ఇండియా స్నేహానికి దూరం కాగలం

## అమెరికా పార్లమెంటుకు 'వాషింగ్‌టన్ పోస్ట్' హెచ్చరిక

వాషింగ్‌టన్, ఆగస్టు 20

బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకు సంబంధించిన ఆర్థిక సమస్యలన్నిటినీ కూలంకషంగా పరిశీలించనిదే తొందరపడి, మార్పులు అవసరంలేని ఒక స్థిర నిర్ణయానికి రాకూడదని వాషింగ్‌టన్ పోస్ట్ పత్రిక నేడు అమెరికా పార్లమెంటును అభ్యర్థించింది. బొకారో ఫ్యాక్టరీ స్థాపనకు సహాయం చేయకపోతే ఇండియాతో స్నేహాన్ని దూరం చేసుకోవలసి వస్తుందనికూడా ఈ పత్రిక సంపాదకీయ వ్యాసంలో హెచ్చరించింది.

## మాలవీయా ప్రకటనపై లోక్‌సభలో హక్కుల తీర్మానం ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు.యన్.ఐ.)

గనులు, ఇంధనం శాఖ మాజీ-మంత్రి శ్రీ కె. డి మాలవీయాకు వ్యతిరేకంగా నేడు లోక్‌సభలో ప్రతిపాదించదలచిన హక్కుల తీర్మానాన్ని ఉపసంహరించుకోవడం జరిగింది.

తన రాజీనామా కారణాలను వివరిస్తూ శ్రీ మాలవీయా గత శుక్రవారం నాడు సభలో చేసిన ప్రకటనపై ఈ సమస్య ఉత్పన్నమైంది.

దుర్బుద్ధితో తనపై మొదటి పాత్రికేయధారమైన ఆరోపణలు చేసినప్పుడే తాను రాజీనామా సమర్పించినట్టు శ్రీ మాలవీయా పేర్కొనడం, ఈ విషయాన్ని సభవారి, దృష్టికి తెచ్చిన సభ్యులను అవమాన పరచడమే కాగలదని ఈ తీర్మానం ప్రతిపాదించిన శ్రీ వి.డి. దేవ్ (స్వతంత్రపార్టీ) అన్నారు.

తమ విద్యుక్త ధర్మాలను నిర్వహించే సభ్యులపై "అవాంఛనీయులైన" వ్యక్తులు నిందారోపణ చేయడానికి అనుమతించరాదని శ్రీదేవ్ కోరారు.

ఇందులో హక్కుల ప్రసక్తి లేదనీ, సభ్యునినోరోచాలా శ్రీ మాలవీయా ప్రకటన చేసారనీ, ఆయన ఎవ్వరిపై వ్యక్తిగతంగా నిందారోపణ చేయలేదని న్యాయ శాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ పేర్కొన్నారు.

తన ప్రకటనపై శ్రీ మాలవీయా వివరిస్తూ, శ్రీ దేవ్ ఉదహరించిన భాగాలు హోం మంత్రిత్వ శాఖ తనకు అందచేసిన కొన్ని అరోపణలకు సంబంధించిన చేతప్ప ఏ సభ్యునికి సంబంధించిన వివరాలని చెప్పారు, ఆ మీదట శ్రీ దేవ్ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

## సరిహద్దు రాష్ట్రాలలో పాకిస్తానీయుల అక్రమ ప్రవేశం

### హోం మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 20 (పి. టి. ఐ)

అస్సాం పశ్చిమ బెంగాల్ త్రిపుర రాష్ట్రాలలో అక్రమంగా ప్రవేశిస్తున్న పాకిస్తానీయుల సమస్యను పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చించవలసి ఉందనీ హోం మంత్రి శాఖకు చెందిన పార్లమెంటరీ సలహా సంఘానికి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

అక్రమంగా ప్రవేశిస్తున్న పాకిస్తానీయులెలాక పాకిస్తాన్ నుండి హిందువులు కూడా విపరీతంగా వస్తున్నారనీ చిన్న రాష్ట్రమైన ఒక్క త్రిపురాలోకి సుమారు 30 వేల మంది హిందువులు వచ్చివేశారనీ శ్రీ శాస్త్రి అన్నారు.

అక్రమ ప్రవేశాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ సమస్య తీవ్ర రూపం దాలుస్తున్నందున త్వరగానే కఠిన చర్యలు తీసుకోవాలని కమిటి సభ్యులు అన్నారు.

ఈ విధంగ అక్రమ ప్రవేశం చేసిన వారిలో కొంత మంది ఉద్యోగాన్వేషణలో రాగా కొంత మంది పాకిస్తాన్ గూఢచారులు కూడా వచ్చి ఉండురని అనుమానించారు ఈ సమయంలో తగిన కట్టుదిట్టాలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అస్సాం రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన సహాయమంతా చేస్తున్నదనీ అవసరమైతే ఇంకా చేయగలదనీ శ్రీ శాస్త్రి అన్నారు

అక్రమ ప్రవేశాలను అరికట్టి ఈ సమస్యను పరిష్కరించే నిమిత్తం ఒక ప్రత్యేక ఇన్‌స్పెక్టర్ జెనరల్ కూడా నియోగించారు

## మైసూరులోపాకీపని వారి సమ్మె విరమణ

మైసూరు, ఆగస్టు 20 (పి టి ఐ)

మైసూరు మున్సిపాలిటికి చెందిన వందమందికి పైగా పాకిపని వాళ్ళు, వీధులు ఊడ్చేవారు గతవారంరోజులుగా సాగిస్తున్న సమ్మెను విరమించి నేడు తమ పనులను ప్రారంభించారు.

24 గంటలలోగా సమ్మె విరమించి పనిలో ప్రవేశించని వారిపై తగిన చర్య తీసుకోవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కులకర్ణి హామీనిస్తూ మున్సిపల్ కౌన్సిల్ ఈ నెల 18వ తేదీన జరిగిన సమావేశంలో అల్టిమేటమ్ యిచ్చింది

ఇతర విషయాలతో పాటు తరుపు భత్యాన్ని పెంచాలంటూ వీరు సమ్మె సాగించారు.

## విజయవాడ మునిసిపాలిటీ వార్షిక నివేదిక

### రాష్ట్రప్రభుత్వానికి సమర్పణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 20

విజయవాడ పురపాలక సంఘం నిర్వహణకు సంబంధించిన 1962-63 వ సంవత్సరపు వార్షిక నివేదికను కమీషనర్ శ్రీ బషీర్ అహ్మాద్ రాష్ట్ర ప్రభుత్వానికి అందచేశారు.

విజయవాడ పురపాలక సంఘానికి వస్తున్న వార్షిక ఆదాయం దృష్ట్యా నేకండరి పాఠశాలల నిర్వహణ వ్యయ ప్రయాసలతో కూడుకొని వున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ మున్సిపాలిటీ అధీనంలో వున్న ఉన్నత పాఠశాలల నిర్వహణ బాధ్యతను తీసుకోవలసిందని కమీషనర్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవహారం ప్రభుత్వం వద్ద అవరిష్కృతంగా నిలచివున్నదని ఆయన నివేదికలో తెలిపారు.

ఎలిమెంటరీ విద్యాబ్యాప్తికై కృషి చేయడానికి ఎదురవుతున్న అవరోధాల కొరతను ఆయన ప్రస్తావిస్తూ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూళ్ళు ఉంచిన పైప్రాథమిక భవనాలలో శారు చీకట్లు శాండిస్తున్నాయని అవి పాఠశాలలకు ఉండడానికి యోగ్యమైనవి కావని పాఠశాలలకు అన్ని హంగులువున్న గృహ వసతి కల్పించేవరకు వాటిలో చదివే పిల్లలకు సరిగా విద్యాబోధ చేయడం సాధ్యం కాదన్నారు.

గతంలో స్వాధీనం చేసుకొన్న ఎయిడెడ్ స్కూళ్ళతో సహా 63 ఎలిమెంటరీ పాఠశాలలు మున్సిపాల్టీ అజమాయిషీలో యిప్పుడు ఉన్నాయని 28 స్కూళ్ళకు మాత్రం మున్సిపాలిటీ స్వంత గృహ వసతి కల్పించిందన్నారు. పట్టణం బడికి వెళ్ళే ఈడుగల బాల బాలికలు పరుసగా 17 996,15,088 మంది ఉన్నారని వారిలో 14,776 మంది మాత్రం పాఠశాలలకు వెళ్ళుతున్నట్లు అంచనా వేసారని నివేదికలో కమీషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ అధీనంలో వున్న పాఠశాలల భవనాలను విస్తరించడానికి మిగిలినవాటికి కొత్త భవనాలను నిర్మించడానికి మున్సిపల్ అధికారులు స్వయంగా అవసరమైన దర్యాప్తులను తీసుకొంటున్నారు.

పట్టణం రోజు రోజుకు ఇరుకు రూపంగా తయారవుతున్నదని అందు బాటులో ఉన్న కొద్ది పాటి నివేశన స్థలాల ధర కూడా అందుబాటులో లేకుండా వున్నదని పరిమిత ఆదాయం వల్ల ఈ మున్సిపాలిటీ ఈ పాఠశాలల కొరకు స్వయంగా భవనాలను నిర్మించలేక పోతున్నదని ఆయన తెలియచేసారు.

సంవత్సరం 2 వ భాగంలో శ్రీ ఎస్. ఎం. వీ. ఖుద్దూస్ అధ్యక్షతన మున్సిపాలిటికి కౌన్సిల్ వీర్పడిందని కౌన్సిల్ గృహవసతి సామగ్రి పద్దు క్రింద ఎలిమెంటరీ విద్యకు రూ. 46,100 లు మాత్రం వెచ్చించ కలిగిందని, ఎలిమెంటరీ విద్యానిధి రూ. 6-10 లక్షల ఖర్చులోను 4.70 లక్షల లోటులోను పూర్తి అయిందని ఆయన నివేదికలో పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న 8 హైస్కూళ్ళలో 5 మున్సిపాలిటికి చెందిన వని బాటిలో 9,908 మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న స్కూళ్ళలో 4,629మంది విద్యార్థులు ఉన్నారని కమీషనర్ శ్రీ బషీర్ అహ్మద్ నివేదిక వివరించారు. మున్సిపాలిటి అదీనంలో ఉన్న స్కూళ్ళలోని తరగతులు పూరి పాకలలో నడుస్తున్నా యన్నా రాయన

### మున్సిపల్ వైద్యశాలలు

మున్సిపల్ ఆస్పత్రులకు మొదలైన వాటికి గృహవసతి కల్పించే విషయంలో కూడ విజయవాడ మున్సిపాలిటి విద్యా సంస్థల విషయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను సమస్యలనే ఎదుర్కొంటున్నదని కమీషనర్ చెప్పారు. ఆస్పత్రుల కొరకు ఎక్కువ కిరాయిలు పెట్టి భవనాలను తీసుకొన్నప్పటికి వాటిలో ఆస్పత్రులకు కావలసిన వసతులు సమీ లేవన్నారు. వైద్య చికిత్సకై ఆ మున్సిపల్ ఆస్పత్రులకు వస్తోన్న రోగుల సంఖ్య ఈ యేడాది తగ్గిందన్నారు.

### స్పెషల్ ఆఫీసర్ అజిత్ సింగ్ పథకాలు

విజయవాడ మున్సిపాలిటికి ప్రత్యేక అధికారిగా వ్యవహరించిన శ్రీ అజిత్ సింగ్ పట్టణంలో అమలు జరిపిన పథకాలకు సంబంధించిన కార్యక్రమం ఏ దశలో వున్నది కమీషనర్ శ్రీ బషీర్ అహ్మద్ తన నివేదికలో పేర్కొనగా తుమ్మలపల్లి మున్సిపల్ ఆడిటోరియం మున్సిపల్ స్టేడియం రాజగోపాలాచారి మార్కెట్టు మురుగు నీటి కాలువలు మొదలైన నిర్మాణాలకై జరిగిన కృషిని ప్రస్తావించారు

### ఆదాయ వ్యయాల ప్రస్తావన

మున్సిపాలిటి ఆదాయ వ్యయాలను కమీషనర్ తన నివేదికలో సమీక్షిస్తూ 1961-62 నుంచి పన్నుల వసూళ్ళు పెరుగుతూ ఉన్నాయని అవి వసూలు కావడం అసాధ్యమన్న అభిప్రాయంతో 1958-59 వరకు ఉన్న పన్నుల బకాయిలను తొలగించుటకు అనుమతించమని మున్సిపాలిటి ప్రభుత్వాన్ని కోరిందని ఈ వ్యవహారం ప్రభుత్వ పరిశీలనలో వున్నదన్నారు.

మున్సిపాలిటికి నిరుడు వసూలు కావలసిన రూ 42 29లక్షల మొత్తంలో రూ. 9 44 లక్షలు మాత్రం వసూలు అయినదని రావలసిన పన్ను బకాయిల మొత్తం రూ. 88 67 లక్షలలో 11.23 లక్షలు మాత్రం జమ అయిందని ఆయన తెలిపారు.

మున్సిపాలిటికి రావలసిన రూ.59 54 లక్షల మొత్తంలో రూ. 12 లక్షల మొత్తానికి కాలదోషం పట్టిందని, వర్తమాన సంవత్సరంలో రూ. 1.41 లక్షల మొత్తానికి కాలదోషం పట్టిందని రూ. 78500 ల మొత్తాన్ని పారుదల పాకీకింద నిరుడు రద్దు చేయటం జరిగిందని కమీషనర్ శ్రీ బషీర్ అహ్మాద్ నివేదికలో తెలియ చేసారు.

భూగర్భ మురుగును నీటి పారుదల పథకం అమలు సందర్భంలో జరిగిన కృషిని జరుగనున్న (భవిష్యత్తు) కార్యక్రమాన్ని గురించి ఆయన ప్రస్తావించారు

# వాణిజ్య భూమి

## ఒడుదుడుకులు లేకుండా మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం

మద్రాసు, ఆగస్టు 20

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజీలో ఒడుదుడుకులు లేకుండా నేడు వ్యాపారం మామూలు తరహాలో కొనసాగింది. వ్యాపారం ముగింపువేళకు ముందుగా బ్రూమౌంటెన్స్ ధర రెండు వరహాలైనలు తగ్గగా, కవ్వాలిడేలెడ్ కాఫి, పెరియకరమలై, అశోక్ లేలాండ్స్ ధరలలో ఎట్టి మార్పులేకుండా స్థిరంగా నిలిచాయి.

వ్యాపారం ముగింపు వేళకు ఫార్వర్డు జాబితా ధరలు: దక్కన్ సుగర్స్ 9-6 బూ మౌంటెన్స్ 2-51 ప్రేడెడ్ కొచ్చిన్ మలబార్స్ 5-80 కవ్వాలిడేలెడ్ కాఫి 17—35, ప్రేడెడ్ పెరియకరమలై 8—62 ప్రేడెడ్ లక్ష్మి 187-00 మధుర 31—25 కాస్ ఇండియా విస్కాసి 125—00 ట్రావెన్‌కూర్ రేయాన్స్ 23—00 అబ్యూమినియం ఇండస్ట్రీస్ 17—80 అశోక్ లేలాండ్స్ 7—25 ప్రేడెడ్ దాల్మియా సిమెంట్స్ 12—25 ఇండియా సిమెంట్స్ 5—60 మెట్టూర్ కెమికల్స్ 12—40

సెక్యూరిటీలు: బాలుగున్నర శాతం వడ్డీ రేటుపై 1985 వ సంవత్సరంలో తిరిగి చెల్లించే భారత ప్రభుత్వ రుణాలు 100, అదే వడ్డీ రేటుపై 1966 లో తిరిగి చెల్లించే రుణాలు: 100, బాలుగుంపావు శాతం వడ్డీ రేటుపై 1970లో తిరిగి చెల్లించే రుణాలు: 95—50 అదే వడ్డీ రేటుపై 1972 లో తిరిగి చెల్లించే రుణాలు: 98—27, బాలుగున్నర శాతం వడ్డీ రేటుపై 1974 లో తిరిగి చెల్లించే రుణాలు: 99—26.

బ్యాంకులు; ఇండియన్ బ్యాంకు 161 ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకు 144—50 పంజాబ్ నేషనల్ బ్యాంకు 19—15.

చక్కెర: ఆంధ్ర 17-36. కాసేరి 107—00 మైసూరు 47—75 కె. సి. పి. 28—90.

రబ్బరు: కైలాస్ 5—65 మలాంకర 16—00 రాజగిరి 18—60 వైకుంఠం 29—45.

టెక్స్‌టైల్స్: బెంగుళూరు వుల్స్ 281—00 బకింగ్‌హామ్ 264—00 కోయంబత్తూరు కాటన్ 167—00 కోయంబత్తూరు వయనీర్ 258—50 ధనలక్ష్మి 224—75 మెట్టూరు 268—00.

## కలకత్తా మార్కెట్

కలకత్తా, ఆగస్టు 20

కలకత్తా మార్కెటులో స్టాకుల ముగింపు ధరలు:

సెక్యూరిటీలు: బిర్లా 28—25 గెస్ట్ కీన్ 80—75 హిందూ మోటార్స్ 16—00 ఇండియన్ అల్యూమినియం మ్యా 16—37 ఇండియన్ కేబుల్ 88—00 ఇండియన్ ఐరన్ 22—22 ఇండియన్ కాపర్ 4-78 జె. కె. కాటన్ 10-62 ఒరిస్సా సిమెంట్ 13—67

బ్యాంకులు — యునైటెడ్ బ్యాంక్ (పరిదూపాయలు) 7—37

బొగ్గు: అమ్లమేటెడ్ 25—00 భారత్ 8—50

జనము: చాంప్ దేని 20—94 పైపు 9—62 డల్హౌజి 140—00 గాంజెస్ 14—00 సెల్లిమర్క 11—50 సి. టి. న్యూసెంట్రల్ 12—87 రిలయన్స్ 9—50 యూనియన్ 160—00

## హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 20

హైదరాబాద్ మార్కెట్ ముగింపు స్టాకులు.

వేరుశెనగనూనె ఫార్వర్డు ముగింపు ఆగస్టు, అక్టోబరు కాయిదా: వ్యాపారంలేదు గానుగపిండి వ్యాపారం లేదు

రెడీ: ఆముదాలు 60—00 ఆముదం 12—00 వేరుశెనగ 93—00 వేరుశెనగనూనె 18—75 వేరుశెనగ గానుగపిండి 26—25

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజికి శెలవు

## వ్యాపార సరళి

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్: 41256

### 100 కిలోగ్రాములతూకం

శుక్రవారం 20-8-1968

| | | |
|---|---|---|
| సన్నబియ్యం సూ | 78—00 | 80—00 |
| సన్నబియ్యం కొ | 64—00 | 72—00 |
| దొడ్డు బియ్యం | 50—00 | 58—00 |
| గొట్టె బియ్యం | 45—00 | 46—00 |
| ఆకుకూళ్ళు | 53—00 | 58—00 |
| 19 నెం బి | 52—00 | 58—00 |
| ధిల్లి శోగాలు | 64—00 | 66—00 |
| తెల్ల శొన్నలు | 39—00 | 44—00 |
| చట్టి శొన్నలు | 27—00 | 35—00 |
| పచ్చ | 33—00 | 34—00 |
| పసుపు | 140—00 | 147—00 |
| పెద కందులు | 60—00 | 65—00 |
| ఎర్ర కందులు | 52—00 | 60—00 |
| పెసలు పా | 29—00 | 37—00 |
| పెసలు కొ | 37—00 | 47—00 |
| మినుములు | 56—00 | 62—00 |
| పెసగలు | 42—50 | 46—00 |
| అవలు | 30—00 | 30—50 |
| వెల్లుల్లి | 103—00 | 112—00 |
| మిర్చి | 200—00 | 267—00 |
| చింతపండు | 40—00 | 70—00 |
| ఉల్లిగడ్డ | 25—00 | 29—00 |
| గోధుమలు ఎ | 54—00 | 65—00 |
| మక్కగోధుమలు | 53—00 | 54—00 |
| కుసుమలు | 48—00 | 48—00 |
| నువ్వులు | 79—00 | 95—00 |
| యిలాతి పలుకు | 75—00 | 82—00 |
| పెద్ద యిలాతి | 105—00 | 107—00 |
| ఆముదాలు | 58—50 | 58—00 |
| పత్తి గింజలు | 35—75 | 37—00 |
| మామె | 18—00 | — |
| పెద్ద కందిపప్పు | 87—00 | 88—00 |
| చిన్నకందిపప్పు | 75—00 | 77—00 |
| మినప పప్పు | 88—00 | 90—00 |
| పెసర పప్పు | 55—00 | 66—00 |
| పెసగ పప్పు | 53—00 | 57—00 |
| తిరిపెసగ పప్పు | 73—00 | 74—00 |
| లంకపప్పు | 48—00 | 49—00 |
| దనియాలు | 58—00 | 69—00 |

## రైల్వేలకు సిమెంటు స్లీపర్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 20

ప్రయోగాత్మక పద్ధతిలో ప్రధాన రైలు మార్గాల మీద, రైలు స్టేషన్ ప్రాంతంలోను కాంక్రీటుతో తయారు చేయబడిన స్లీపర్లు వినియోగించ బడుతున్నాయని రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. వి. రామస్వామి, రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ తెలిపారు. ఈ స్లీపర్లను పెద్ద పెట్టున ఉపయోగించే విషయం విచారించబడుతున్నది.

ఇందుకుగాను సంవత్సరానికి ఎంత సిమెంటు కావలసింది. ఉపయోగించబడే స్లీపర్ల సంఖ్యనుబట్టి వుంటుందని గూడా ఆయన అన్నారు. స్లీపర్ల రకాన్నిబట్టి ఒక అడుగు స్లీపర్లకు 2 900 నుంచి 5.200 మెట్రిక్ టన్నులు దాకా సిమెంటు అవసరం కావచ్చు.

## రక్షణ శిక్షణ కార్యక్రమం అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20

నిన్నలోక్ సభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెపుతూ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, స్నేహదేశాల నుంచి సహాయంగా అందిన అయుధాలు, పరికరాలను ఉపయోగించటంలో సైనిక సిబ్బందికి శిక్షణ యివ్వటానికి భారత ప్రభుత్వం తగిన యేర్పాట్లను చేసిందని చెప్పారు. శాసు ఆశించిన అడిగిన పరికరాలను వాడకానికి పెట్టటంలో ఏవిధమైన కష్టం వుంటుందని ప్రభుత్వం భావించటం లేదనిగూడా ఆయన చెప్పారు రక్షణ సేనల ప్రస్తుత అవసరాలను తీర్చేట్టుగా శిక్షణ కార్యక్రమం శీఘ్రతరం చేయబడింది. కొత్త శిక్షణా సంస్థలు యేర్పాటు చేయబడినాయి. ప్రస్తుతం వున్న సంస్థలశక్తి పెంచబడింది. విదేశాల నుంచివచ్చిన అందిన అయుధాలు, పరికరాలను ఉపయోగించటంలో శిక్షణ యివ్వటానికి సేనా యూనిట్లలో రిజర్వులర్ కోర్సులు నిర్వహించబడుతున్నాయి శిక్షణ యివ్వటానికై ప్రత్యేక బృందాలు సేనా యూనిట్లకుపంపబడినాయి అయితే ప్రమాదాలు పడిపోకుండా వుంటానికి తగు జాగ్రత్త తీసుకోబడింది.

మూడు సేనలనుంచి మొత్తం 194 మంది అధికారులకు శిక్షణ పొందటానికి గాను ఈ యెడు ఆస్ట్రేలియా కెనడా, ఫ్రాన్స్, హాంకాంగ్, జపాన్, మలయా, బ్రిటన్ నీ అమెరికా సంయుక్తరాష్ట్రాలు సత్కమ జర్మనీకి పంపబడినారని రక్షణ మంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## ఇండియా, రష్యా వాణిజ్యం అభివృద్ధికి నూతనావకాశాలు

### మాస్కోలో భారత ప్రదర్శనల సమాప్తి సందర్భంలో సోవియట్ అధికారి అభిభాషణ

మాస్కో, ఆగస్టు 20 (పి. టి. ఐ)

నిన్నటితో ఇక్కడ సమాప్తమైన భారత జాతీయ ప్రదర్శనంవల్ల ఉభయ దేశాల మధ్య వాణిజ్య సంబంధాల అభివృద్ధికి నూతనావకాశాలు ఏర్పడినాయని సోవియట్ వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు నెస్టరోవ్ ప్రకటించారు.

ప్రదర్శన సమాప్తి సందర్భంలో ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ ఈ ప్రదర్శనం ఇంత త్వరలోనే సమాప్తమైనదని మాస్కో పౌరులకు విచారం కలిగినదనే నా నమ్మకం వారిలో పెక్కుమందికి అవకాశం లభించింది. అయినా మాస్కో పౌరులందరు చూడలేక పోయారు" అని ఆయన అన్నారు. జులై నెలలో నేలాది మంది మాస్కో పౌరులు సెలవులపై ఇతర ప్రాంతాలకు వెడుతుంటారు

భారత జాతి సాంస్కృతిక, ఆర్థిక వికాసాన్ని సోవియట్ పౌరులకు కళ్ళకు కట్టినట్లుగా చిత్రించినందున ఈ ప్రదర్శనానికి అత్యంత ప్రాధాన్యం ఉన్నదని నెస్టరోవ్ అన్నారు. స్వాతంత్ర్య ప్రాప్తిలభించిన పిమ్మట గత 15 సంవత్సరాలలో భారత ప్రజలు సాధించిన విజయాలను తిలకించే అవకాశం సోవియట్ ప్రజలకు లభించిందని ఆయన అన్నారు. నెస్టరోవ్ ఇంకా యీలా అన్నారు. "భారత దేశం గురించి సోవియట్ ప్రజలకు చాలవరకు తెలుసు. అయినా ఈ ప్రదర్శనంలో— ఇండియా సాధించిన అభివృద్ధిని భారతీయ జీవనాన్ని స్వయంగా తిలకించే అవకాశం లభించింది. ఈ ప్రదర్శనానికి విజ్ఞానరాయకమైన ప్రాధాన్యమేకాక ఇండియా, రష్యా వాణిజ్య, ఆర్థిక సంబంధాలు మైత్రి దృఢతరం చేయగల పాటవం కూడా ఉన్నది"

## 150 మంది పాకిస్తానీల అక్రమ ప్రవేశం

అగర్తలా, ఆగస్టు 20

త్రిపుర నరిహాదులోని జగరామ్‌పూర్ గ్రామంలోకి 150 మంది సాయుధ పాకిస్తానీయులు ప్రవేశించి, ఇండియాను విడిచి, పాకిస్తాన్‌కు రమ్మని ముస్లిములను ప్రోత్సహించినట్టు తెలుస్తున్నది కొందరు స్థానిక హిందువులు శోకాన్నం చేసుకోగా పాకిస్తానీయులు వారిని తెరిరించారు.

## సల్లకుంట హైస్కూలు విద్యార్థుల యూనియన్

### అధ్యక్షు కార్యదర్శుల ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు (ఎ. ఎన్. ఎస్)

సల్లకుంటలోని ఎస్. వి. ఇ. ఎస్ హైస్కూలు విద్యార్థుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి స్థానములకు జరిగిన ఎన్నికలలో ఈ దిగువ పేర్కొనిన వారు ఎన్నికైనారు. అధ్యక్షులు శ్రీ ఎస్. సుజాత కార్యదర్శి శ్రీ. నారాయణరెడ్డి శ్రీ ఎస్. శ్రీ. శ్రీ. మూర్తి ఈ కేసులో విచారణ జరిపారు.

* * *

శ్రీకింతరాబాద్, ఆగస్టు 20

రైల్వే టికెట్ చెకర్ల శ్రీకింతరాబాద్ శాఖ వార్షిక సమావేశం పోమవారంనాడు బాలుర స్కౌటు శాఖ్యాలయంవద్ద జరిగింది.

### నూతన కార్యవర్గం

అధ్యక్షులు: శ్రీ బి. ఎస్ వరేఖ్. ఉపాధ్యక్షులు, శ్రీ సి. పి. స్వామి, శ్రీ కె ఎస్. ఆర్. శర్మ, కార్యదర్శి శ్రీ సి. పి. గోపాలకృష్ణ సహాయ కార్యదర్శి. శ్రీ కె. కె. ఎల్. ఎన్. మూర్తి కోశాధికారి శ్రీ సి. పి. రాఘవరావు. ఇద్దరు సభ్యులు మృతి చెందినందు వల్ల వారి అంత్యక్రియలకై విశాఖంగా యిచ్చిన సొమ్మును రు 150లకు హెచ్చించటానికి. ఉద్యోగంనుండి విరమించిన సందర్భంలో రు. 200లుయివ్వటానికి సైన సమావేశంలో నిర్ణయించారు.

రైల్వే సిబ్బంది ఎదుర్కొంటున్నవలు సమస్యలను పరిష్కారంచేసినటు, వార్షిక నివేదికవల్ల తెలుస్తుంది. ఈ సంఘాన్ని 1962వ సంవత్సరంలో 120 మంది సభ్యులతో స్థాపించారు ప్రస్తుతం సభ్యత్వ సంఖ్య 215 వరకు వృద్ధి అయింది. జాతీయ రక్షణ నిధికి ఈ సంఘం రు. 101 లు విరాళంగాయిచ్చింది.

ఈ సంఘం తమ సిబ్బందిలో కొందరిని గార్డులుగా నంపి అమూల్యమైన సేవ చేసింది టికెట్ల చెకింగ్ సిబ్బందికి రాత్రిళ్ళు పని చేయటానికి శీతల్యం యివ్వాలని, విజయవాడ, సికింద్రాబాదులతో రిజైరింగు గదుల సౌకర్యాలు కలిగించాలి ఈ సమావేశంలో అభ్యర్థించారు.

* * *

హైదరాబాద్, ఆగస్టు 20

తెలుగుదేశం పత్రికా కార్యాలయంలో శ్రీమతి రాజ్యం సిద్ధాకు, శ్రీ ఎస్. వి. ఎస్. ప్రసాద్‌కు అల్పాహార విందు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర వ్యవహారాల శాఖలో డిప్యూటి డైరెక్టరుగావున్న శ్రీ మతి రాజ్యం సిద్ధాను, న్యూఢిల్లీలోని ఆకాశవాణిలో వార్తా సంపాదకులుగా నియమించారు.

హైదరాబాదు ఆల్ ఇండియా రేడియో కార్యాలయంలో శ్రీ ప్రసాద్‌ను గ్రామీణ కార్యక్రమాల నిర్మాతగా నియోగించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ డి బలరామకృష్ణయ్య మాతవంగా పదవీ స్వీకారం చేసిన శ్రీమతి రాజ్యం సిద్ధాను శ్రీ ప్రసాద్‌ను అభినందించారు. వీరు దేశస్వాతంత్ర్యపోరాటంలో చేసిన సేవను ఆయన ఉగ్గడించారు. ఈ సమావేశానికి విచ్చేసిన శ్రీ విజయకుమార్ సిద్ధా. జాతీయోద్యమంలో, విప్లవకారుల పక్షంవహించి చేసిన అమూల్యమైన సేవను శ్రీ బలరామకృష్ణయ్య ప్రశంసించారు.

తెలుగుదేశం, పత్రికా సంపాదకురాలు శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మీదేవి, శ్రీ వి యల్. సుందరరావు, శ్రీ రాజగోపాల్ నాయుడు ఎం. ఎల్. ఎ. శ్రీ వి. నాగేశ్వరరావు ప్రభృతులు అతిథులను గురించి ఉపన్యసించారు. నగరంలోని పత్రికా రచయితలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## దాల్మియా, జైన్ కంపెనీలపై మరో 10 కేసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి టి,ఐ)

లిక్విడేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కొన్ని దాల్మియా జైన్ కంపెనీలపై పరిశీలనలో విజయవంతంగా ప్రాసిక్యూషన్ జరిపే అవకాశాలున్నట్లు పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద్ కనుంగో నేడు రాజ్యసభలో చెల్లడిచేశారు.

ఈ నివేదికను కూలంకషంగా పరిశీలించిన పిమ్మట ప్రభుత్వన్యాయశాఖాధికారులు ఈ నిర్ణయానికి వచ్చినట్టు ఈ నివేదికపై జరిగిన చర్చకు శ్రీ కనుంగో సమాధానం చెప్పారు.

ఈ పరిశీలనలు శీఘ్రంగా దర్యాప్తు చేయబడుతున్నట్లు తెలుస్తున్నది.

## యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాలకు ఉచితవైద్య సౌకర్యం

### రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 పి టి ఐ

అత్యవసర పరిస్థితి కాలంలో యుద్ధరంగంలో మరణించిన జూనియర్ కమిషన్ ఆఫీసర్లు సైనికుల కుటుంబాలకు ఉచిత వైద్యసౌకర్యాలు కల్పించేందుకు [illegible] ప్రభుత్వం నిర్ణయించింది

[illegible]

[illegible]

# రాజధాని వార్తలు

హైదరాబాద్, ఆగస్టు 20 (ఎ.ఎన్ ఎస్)

ఎగ్జిబిషన్ సొసైటి నూతన కార్యవర్గము. ఈ కార్యవర్గపు అధ్యక్షులు, రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడి అధ్యక్షతన క్రింద నిన్నటిదినం సమావేశమైంది రాలోయే ఇరవైఏళ్ళుగల పారిశ్రామిక ప్రదర్శనానికి సంబంధించిన విషయాలను గురించి ఈ సమావేశంలో చర్చించారు.

ఈ ప్రదర్శనమును పురస్కరించుకొని నిర్వహించవలసిన వివిధ కార్యక్రమములను సుకరముగా కొనసాగించటానికి నియమించిన 28వ ఉపసంఘమునకు ఈ దిగువ పేర్కొన్న వారిని కన్వీనర్లుగా నియోగించారు. ఆర్థిక శాఖ శ్రీ అబుల్ జబార్ ఫరూకీ, స్టాలుల నిర్మాణం శ్రీ భగవాన్ సింగ్ స్టాలుల ఎలాటుమెంటు శ్రీ డి. రామారెడి; విద్యుచ్ఛక్తి—శ్రీ కృష్ణమూర్తి పబ్లిసిటి, ప్రజావ్యవహార శాఖ శ్రీ. ఎం. నరసింగరావు ఉత్తమ సృజనాత్మక సృష్టికి బహుమతి— శ్రీ పి. నరసయ్య దేశి పనుల పోటీలు— శ్రీ కె. వి. సుదర్శనరావు. టెక్నిక్లు— శ్రీ భవానీదాయి ఎగ్జిబిషన్ క్లబ్బులు శ్రీ బి జయపేనిపల టీరులు— శ్రీ బి. మోహన్ రెడ్డి; శాసిటరి ఏర్పాట్లు— డాక్టర్ గులాం అహమ్మద్; జేబిషో— డా. (శ్రీ మతి) శాంతాబాయి నేత్నాల్కర్, వ్యవసాయ పెంపకపు ప్రదర్శనము — డా. ఎం. ఆబ్బాస్ నలాం పౌల్ట్రి ప్రదర్శనము, కుక్కల ప్రదర్శనము, ప

# అవినీతికి పాల్పడిన పారిశ్రామికుల లైసెన్సుల రద్దు

## లోక్‌సభలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 20 (పి టి ఐ)

బీహార్‌లోని హజారీబాగ్‌లో అమెంట్ కాగితం ఉత్పత్తి చేసే యంత్రాలను ఫెర్రి లైజర్ యంత్రాలను తయారుచేసే యంత్రాగార స్థాపనకుగాను సాహుజైన్ లిమిటెడ్‌కు 1961 ఏప్రిల్‌లో ఇచ్చిన లైసెన్సును ప్రభుత్వం రద్దు చేసిట్టు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు పార్లమెంటులో చెప్పారు.

వివియన్ బోస్ కమిషన్ నివేదిక దృష్ట్యా ఈ లైసెన్సు వ్యవహారాన్ని ప్రభుత్వం పునః పరిశీలించినదాఅని శ్రీ ఆరోరా ప్రశ్నించారు. సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి లైసెన్సు కొనసాగనిత్వరాదని నిర్ణయించినదని అన్నారు.

మరో పారిశ్రామికుడికి వరూ-ముదుకు రాకున్నా ఇచ్చిన లైసెన్సును ఈ విధంగా ఉపసంహరించుకుంటే ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధిని ఎలా సాధించ గలుగుతుందని శ్రీ బి కె పి. సిన్హా ప్రశ్నించారు

శ్రీ సుబ్రహ్మణ్యం. కొత్త వ్యక్తులు ముందుకు వస్తున్నారు పోతే ఒకవేళ ఇరి కాడో పెడో తేలుకోవలసిన విషయమే అయినట్టయితే సు ఆర్థికాభివృద్ధి కన్న మోసపు చర్యలను అరికట్టడానికే అధిక ప్రాధాన్యం ఇస్తాను

ఈ పరిశీలనలను ప్రభుత్వ రంగంలో ప్రాధాన్యత ఇస్తారా అని ప్రశ్నించగా, శ్రీ సుబ్రహ్మణ్యం ఇతర వ్యక్తులు దీనిని చేపట్టటానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ఎవరూ రానట్లయితే అప్పుడు ప్రభుత్వ రంగంలో నిర్మించే విషయం ఆలోచించవచ్చు.

లోక్ కమిషన్ విచారణ జరిపిన జ్యాపార గృహాల విషయంలో పి శాక, అవినీతి చర్యలకు పాల్పడిన ఇతర సంస్థలను కూడా ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసినదని జాబితా లైసెన్సు లేదా ఇవ్వలేదని మంత్రి చెప్పారు.

## నాలుగు విమానాలు కూలిన సంఘటన: ఇద్దరు పైలట్ల మరణం

కాన్స్ (ఫ్రాన్స్). ఆగస్టు 20 (ఎ పి ఎ ఎఫ్ ఐ

విద్యాపాలు జరిపి విస్కి అభ్యాసం లోని వైమానిక వాహక నౌకకు తిరిగి వస్తుండగా అమెరికా జెట్ విమానాలు నాలుగు నిన్న కూలిపోయాయి.

ఇంధనం అయిపోయిన కారణంగా ఈ దుర్ఘటన సంభవించింది ఒక విమానం మధ్య పై లెట్ క్రిందకు దూకాడు. ఆ విమానం ఫ్రాన్స్ సముద్ర తీరంలోని సైర్నేల్ పట్టణంలో ఒక ఇంటి పై కూలి ఫలితంగా మూగ్గురు గాయపడట్టు అధికారులు తెలిపారు. మిగతా మూడు విమానాలలో ఒకటి సముద్రంలోను, మరొకటి భూమిపై కూలి పోయాయి. మరొకటి పేలి నౌక స్థావరంవద్ద కూలింది మొత్తం ఇద్దరు పైలట్లు మరణించారు.

## చిలీ బస్సు ప్రమాదంలో 26 మంది మరణం

శాంటియాగో, ఆగస్టు 19 (ఎ ఎఫ్. పి)

చిలీ రాజధానికి 150 కిలోమీటర్ల దూరంలో నిన్న ఒక బస్సు స్వాధీనం తప్పి కాక్ కాపోలో నదిలో పడిపోగా 26 మంది మరణించారు.

ఈ ప్రమాదంలో మరో 18 మందికి గాయాలు తగిలాయి.

## అర్జెంటైనాలో బడిపంతుళ్ల సమ్మె

బ్యూనస్ ఏయిర్స్, ఆగస్టు 20 (ఎ. పి)

అర్జెంటైనాకు చెందిన 210,000 మంది ప్రభుత్వపాఠశాలల ఉపాధ్యాయులు తరగతులకుగైర్ హాజరవుతున్నట్లు నిన్న తెలియవచ్చింది ఎక్కువ జీతాలను కోరుతూ గత 5 రోజులుగా వారు సమ్మె చేస్తున్నారు; దేశంలోని ప్రభుత్వ ప్రాథమిక సెకండరీ పాఠశాలలలో పనిచేయు ఉపాధ్యాయులు అందరు సమ్మెలో పాల్గొంటున్నారు పైవేటు స్కూళ్ళలో పనిచేస్తున్న 50 వేల మంది ఉపాధ్యాయులు కూడ ఈ సమ్మెలో చేయి కలిపారు. వర్తమాన సంవత్సరంలో ఇక్కడ ఉపాధ్యాయుల సమ్మె జరగడం ఇది మూడోసారి.

## హిందూపూర్ యువజన క్లబ్ వార్షికోత్సవం

హిందూపూర్ ఆగస్టు 20

స్థానిక యువజన విశోధ సంఘం పంచమ వార్షికోత్సవం ఈనెల 11వ తేదీన సంఘం ఆవరణలో శ్రీ ఎల్లూరు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది

అనంతపురం ప్రభుత్వకళాశాల ఆంధ్ర భాషోపన్యాసకులు శ్రీ నండూరి రామకృష్ణాచార్యులు ముఖ్య అతిథిగ పాల్గొన్నారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ కె ఎ నాగభూషణం సభికులకు అతిథులకు స్వాగతం చెప్పారు క్లబ్ అధ్యక్షులు శ్రీ పి జి ఆనందయ్య సభాధ్యక్షులవారికి కార్యదర్శి శ్రీ నండూరికి పూలమాలలు వేసారు

సభ్యులు శ్రీ కల్లూరు సుబ్బారావు శ్రీ నండూరిని సభికులకు పరిచయం చేశారు.

శ్రీ నండూరి "వర్తమాన ప్రపంచంలో మన కర్తవ్యం" అను శీర్షికపై ప్రసంగించారు.

తదనంతర శ్రీ నండూరి రామకృష్ణాచార్యులకు శాస్త్రీయ శాలువపహూకరించి సత్కరించారు

స్థానిక ప్రభుత్వ జాలిగోన్నత పాఠశాల విద్యార్థినులు పాటకచేరి జరిపారు విద్యార్థినులకు, పాఠ్యపుస్తకాయిద్యముల కూర్చిన అర్కెస్ట్రా వారికి బహుమతులను శ్రీ కల్లూరు సుబ్బారావు పంచిపెట్టారు.

అనంతరం క్లబ్ సభ్యుడు: శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి వందనసమర్పణచేశారు

శ్రీ పురుషోత్తం చిన్న గుడయ్య శ్రేష్ఠ విద్యార్థి వసతి గృహము నకు ఆహూతులకు క్లబ్ సభ్యులు విందు చేశారు

సమావేశమునకు పురపాలక సంఘాధ్యక్షులు: శ్రీ కట్టాలక్ష్మి నారాయణయ్య, పట్టణ బాపూజీ కళాని కేతన్ అధ్యక్షులు: శ్రీ ఆర్య నారాయణవర్మ, గ్రంథాలయాధికారి: శ్రీ జి. సంజీవప్ప జిల్లా కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శి: శ్రీ జి. యస్. సూర్యనారాయణ, పట్టణ ప్లానింగ్ కమిటీ అధ్యక్షులు, పురపాలకసంఘ మాజీ సభ్యుడు; శ్రీ కె. అనంత రామయ్య పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి; శ్రీ యం. జి. బాబు ప్రభృతులు, విచ్చేసారు.

## భారత, పశ్చిమ జర్మనీ చర్చలు వచ్చేవారం ప్రారంభం

డస్సెల్ డార్ఫ్, పశ్చిమ జర్మనీ

ఆగస్టు 20 (ఎ. ఎఫ్ పి)

ఇండియాకు పశ్చిమ జర్మనీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఒప్పందాన్ని కుదుర్చుకునే ఉద్దేశ్యంతో ఈ వారంలో ఇండియా, పశ్చిమ జర్మనీల ప్రభుత్వాలు చర్చలు జరపగలవని నిన్న పశ్చిమజర్మనీ ప్రభుత్వం ప్రకటించింది.

ఒప్పందం కుదరకుండా పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఇండియాకు ఆర్థిక సహాయం చెయ్యడం ఎక్కువ కాలం సాగదనివారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

1962—63లో జర్మనీ ఇండియా సంయుక్త పారిశ్రామిక బడ్జెటు కింద పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఇండియాకు ఇస్తున్న 75 000,000 మార్కుల అప్పు గురించి చర్చిస్తారు.

# 'బొంబాయి బంద్'

(1వ పేజీతరువాయి)

దక్షిణ బొంబాయిలోని వ్యాపార కేంద్రంలో ఒకటి అరా రాళ్ళు విసిరిన సంఘటనలు తప్పితే సమ్మెప్రశాంతంగా సాగిపోతున్నది

వీధులలో బస్సులుకాని, టాక్సీలు కాని ఒక్క పైసా కనిపించడం లేదు హోటళ్ళన్నీ మూసివున్నాయి, కొలాబానుండి నేత్రి వరకు 12 మైళ్ళ ప్రాంతంలో సమస్త కార్యకలాపాలు స్తంభించిపోయాయి.

## ఎ.ఐ.టి.యు.సి మద్దతు

నిర్బంధ పొదుపుపథకం ధరల పెరుగుదల పట నిరసనగ దేశంలో ఎక్కడ జరగనంతటి భారీయెత్తున జరుగుతున్న ఈ సమ్మెను ఎ.ఐ టి యు సి. కూడా బలపరుస్తున్నది.

తెల్లవారుజామున తెరచి ఉన్న ఒకటి రెండు హోటళ్ళు. దుకాణాలను మూసివేయించడానికి కొందరు బలప్రయోగానికి ఒడిగట్టినట్టు వార్తలందాయి

లౌడ్ స్పీకర్లు అమర్చిన పోలీసు వ్యాన్లు నగరవీధులలో తిరుగుతూ బెదిరుగురు కాని అంతకుమించిన సంఖ్యలో కాని జనం ఒక చోట ప్రోగవడంపై నిషేధం ఉన్నదని వారికి జ్ఞాపకం చేస్తున్నాయి. ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి కూడా చేస్తున్నాయి.

రిజర్వు బ్యాంకు సిబ్బంది పూర్తిగా పనికి హాజరయినట్టు అధికారులు తెలిపారు భారత స్టేట్ బ్యాంకు శాఖలో మాత్రం పర్యవేక్షక సిబ్బంది పూర్తిగా హాజరయింది గుమస్తాలలో 20 శాతం మాత్రమే హాజరయారు.

ఆదాయం పన్ను, అ శాఖ వాణిజ్య కస్టమ్స్ శాఖల కార్యాలయాలు మాత్రం మామూలుగానే పనిచేసాయి

మహావీర జయంతి కారణంగా జైన వర్తకుల దుకాణాలకు నేడు సెలవు ఇతర వర్తకులు కూడా దుకాణాలు మూసివేసారు.

ఆసుపత్రులు, అగ్నిమాపక దళం వార్తా పత్రికలు పరిశ్రమలలోని ప్రధాన విభాగాలు మొదలైన వాటిల్లో పనిచేసే వారిని సమ్మెచేయ వలసినదని సమితి విజ్ఞప్తి చేయలేదు.

పారిశ్రామిక, పారిశ్రామికేతర రంగంలోని అన్నివర్గాల వారు సమ్మె చేయాలని సమితి విజ్ఞప్తి చేసింది.

## 43 పత్తి మిల్లులు బంద్

మొత్తం 2,10 వేలమంది పనిచేస్తున్న 61 పత్తి మిల్లులలోను 43 మిల్లులు పూర్తిగా మూతపడ్డాయి. రెండు మిల్లులలో కార్మికులు యావన్మందీ హాజరయారు. మరి రెండిటిలో 50 నుండి 60 శాతం వరకు కార్మికులు హాజరయారు. 14 మిల్లులలో 25 నుండి 50 శాతం వరకు పనివారు హాజరయారు.

పట్టు, ఉన్ని మిల్లులు పనిచేయడం లేదు.

ప్రయివేటు ఆసుపత్రులూ, సినిమా హాళ్ళు తప్ప అన్ని దుకాణాలు, సంస్థలూ మూసివేసారు.

## రేవు కార్మిక సంఘ కార్యదర్శి అరెస్టు

అఖిల భారత రేవుకార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అలీఖాన్, శ్రీ మీవన్, ఆయన ఆఫీసు సెక్రటరీని నవి వాలయం వద్ద నేడు నిర్బంధించారు

డ్యూటీకి హాజరవుతున్న గుమాస్తాలతో పాటు ఇద్దరు కార్మిక సంఘ నాయకులు నిశాటంగాను పనివాయి ఆవరణలో ప్రవేశించి నినాదాలు చేయడం ప్రారంభించారని పోలీసులు అన్నారు.

నవివాలయ భద్రతా కార్యాలయం వారు వారిని పోలీసులకు అప్పగించారు. ఈ ఇద్దరినీ పోలీసులు వ్యానులో తీసుకు వెళ్ళిపోయారు.

## సమ్మె దారులకు బోడా అభినందన

బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి విజ్ఞప్తిని పురస్కరించుకొని క్రమశిక్షణతో శాంతియుతంగా సమ్మె జరుపుతున్న "లక్షలాది కార్మికులనూ, దుకాణాలలోని గుమాస్తాలనూ మధ్య తరగతికి చెందిన ఉద్యోగులనూ" అభినందిస్తూ హింద్ మజ్దూర్ పంచాయత్ సంయుక్త కార్యదర్శి శ్రీ తులసీ బోడా నేడు ప్రకటన చేసారు.

బొంబాయి కార్మికులు ఇప్పుడు ప్రదర్శించినట్టుగా మున్నెన్నడూ ఇంత సమైక్యతను ప్రదర్శించలేదనిఆయనఅన్నారు

ప్రభుత్వం తన విధానాలను ఇప్పటికైనా మార్చుకోని పక్షంలో ఈ సమ్మె యావత్తు దేశానికి తక్షణమే వ్యాపించగలదని ఆయన హెచ్చరించారు.

## డాంగే ప్రకటన

మున్నెన్నడు లేనంతగా బొంబాయి పనివారు చూపించిన ఈ ఐక్యత దేశానికంతటికీ మార్గదర్శకమని ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడు ఒక ప్రకటన చేసారు

ఆహారధాన్యాలు, జీవితావసర వస్తువుల టోకువ్యాపారాన్ని, జ్యాంకులమీద ప్రభుత్వం తీసుకొని పక్షంలోనూ, శ్రామిక జనంపై వస్తువులను తగ్గించని పక్షంలోనూ ఈ సమ్మె యావత్తు భారత దేశానికి వ్యాపించగలదని శ్రీ డాంగే హెచ్చరించారు.

మార్కెట్ ధరలకు అనుగుణంగా జీవన వ్యయప్రమాణాల సూచిలేదు చక్కదిద్దడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు చర్యలు గైకొంటున్నదనీ. అట్టోబరు నెలాఖరుకల్లా పరిహారాన్ని చెల్లించనిపక్షంలోనూ జీవన వ్యయ ప్రమాణ సూచికను సవరించనిపక్షంలోనూ కార్మికులు తిరిగి సమ్మెకు పూనుకుంటారని ఆయన హెచ్చరించారు.

## "బొంబాయి బంద్" విఫలమైనట్టు హోమ్‌మంత్రి ప్రకటన

"బొంబాయి బంద్ కార్యక్రమంపై ప్రతిపక్షాలకు చెందిన ట్రేడ్ యూనియన్ ఇచ్చిన పిలుపు విఫలమైందనీ అత్యవసర సర్వీసులన్నీ యథాప్రకారంగా కొనసాగాయనీ మహారాష్ట్ర హోమ్‌మంత్రి శ్రీ పి. కె. సావంత్ ప్రకటించాయి.

## బస్సులు, టాక్సీల సిబ్బంది సమ్మె నిరవధికంగా కొనసాగింపు

బొంబాయి మున్సిపల్ రవాణా సంస్థ బస్సులు, టాక్సీల సిబ్బంది సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని హింద్ మజూర్ పంచాయత్ ప్రకటించారు. రేవు కార్మికులు మాత్రం రేవు పనిలో ప్రవేశిస్తారు.

## ముఖ్యమంత్రితో కార్మికనాయకుల చర్చలు పునః ప్రారంభం

బొంబాయి మున్సిపల్ కార్మికుల సమ్మె పై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నమ్మెవార్‌తో పోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీ బారాయిణ్ సింగ్ నేటి రాత్రి చర్చలు పునః ప్రారంభించారు.

## మంత్రుల పర్యటనలు

ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి ఆగస్టు 25 వ తేదీన కారులో హైదరాబాదునుంచి వీరపల్లికి బయలుదేరుతారు. మునిసిపల్ కార్యాలయ నూతన భవనానికి పారంభోత్సవం జరిపే నిమిత్తం విజయవాడకు వెళ్తారు. ఆగస్టు 26వ తేదీన కర్నూలుకు వెళ్లి కౌన్సిలు మీటింగ్ హాలుకు శంకుస్థాపన చేస్తారు. జిల్లా పరిషత్ మీటింగ్ హాలును ప్రారంభిస్తారు. 27 వ తేదీన అరోనికి వెళ్లి సిండి కేటుబ్యాంకు నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. 28 వ తేదీన కృష్ణానదిపై నిర్మించిన రంగాపూర్ వంతెనకు ప్రారంభోత్సవం చేసి ఆదేరోజు రాత్రి 8 గంటలకు రాజధానికి చేరుతారు.

విద్యామంత్రి శ్రీ పి వి. జి. రాజు ఆగస్టు 22 వ తేదీన ఉదయం 10.30 గంటలకు విమానంలో హైదరాబాదు నుంచి విశాఖపట్నంకు బయలుదేరుతారు మద్రాసు మార్గంగా చిత్తూరుజిల్లాకు వెళ్తారు. ఆగస్టు 27 వ తేదీన కావలిలో మత విషయాల పార్లమెంటును ప్రారంభించి, విశ్వోదయ — సైన్స్‌క్లాకుకు శంకుస్థాపనచేసి ఆగస్టు 29వ తేదీ ఉదయం 5-30 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

వ్యవసాయమంత్రి శ్రీ వి. బిల రామారెడ్డి ఆగస్టు 22 వ తేదీ సాయంత్రం 6-40 గంటలకు హైదరాబాదు నుంచి గూడూరుకు బయలుదేరుతారు. కాళహస్తి, కాడ, శ్రీహరి కోటలలో పర్యటించిన పిమ్మట ఆగస్టు 26వ తేదీన ఆయన నిద్దలగండి ప్రాజెక్టును సందర్శిస్తారు.

## జపాన్‌లో వర్షంవల్ల 10 మంది మృతి

టోక్యో, ఆగస్టు 20 (ఎ. పి)

జపాన్‌లోని దక్షిణ క్యూషూ దీవిలో గత ఆరు రోజులుగా కురిసిన భారీవర్షాల కారణంగా 10 మంది మృతి చెందారు. 15 మంది గల్లంతు అయినారు. 28 మంది గాయపడ్డారు. 11,800మందినిరాశ్రయులయ్యారనివరదనీటిలో 10 వేలఇండ్లుమునిగిపోయాయనీ ఈ వార్త తెలుపుతున్నది.

## అవిశ్వాస తీర్మానంపై చర్చ

(1వ పేజీ తరువాయి)

సంఖ్యాక కాపావర్గాలవారినిప్రశ్నించారు.

### శ్రీ యు ఎమ్. త్రివేది సమాధానం

శ్రీమతి సుభద్రాజోషీ ప్రవంగించిన పిమ్మట జనసంఘ గ్రూప్ నాయకుడు శ్రీ యు. ఎమ్. త్రివేది పై విమర్శకు సమాధానమిస్తూ హిందూ యేతరులను "జాతీయం చేయాలని తమ పార్టీ ఎన్నడు అనలేదని వాదించారు దేశంలోని ప్రతి పౌరుడూ ప్రధానంగా భారతీయుడుగా మెలగాలనీ మత భాషా, కుల తదితర రకాల అల్పసంఖ్యాక వర్గాలుండరాదనేదే తమ పార్టీ వాదమని విమర్శించారు.

వి. ఒ. ఎ. సంయుక్త వైమానిక విన్యాసాల ఒప్పందాలను సమర్థిస్తూనే, అవి నీతిని, ధరల పెరుగుదలను అరికట్ట జాలవనీయనే నీవీడు రాక్రమణను ప్రతిఘటించడంలో విఫలమైనందున నెహ్రూ ప్రభుత్వం పై దొంగవలసిన సమయం వచ్చిందనీ శ్రీ త్రివేది అన్నారు.

కొల్పోయిన ప్రాంతాలను పునస్వాధీనం పరుచుకోవడానికి భయపడుతున్నందున ప్రస్తుత ప్రభుత్వం బలహీనమైనదని, పిరికిదనీ శ్రీ త్రివేది అన్నారు.

### ఆహార విధానంలో అవక తవకలు

వ్యవసాయోత్పత్తిని అధికం చేయడంలో విఫలమైన ప్రస్తుత విధానంలోని అవక తవకలను బంగారం కంట్రోలును నిర్బంధ పొదుపు పథకాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. బంగారం కంట్రోలు విఫలమైందనీ దొంగరవాణా పూర్వం వలెనే యథేచ్ఛగా సాగుతున్నదనీ ఆయన విమర్శించారు.

చైనీస్ దురాక్రమణ దారులను ఎదుర్కొనడానికి భగవడుతున్న పిరికి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదని ఆయన అన్నారు.

### ప్రజా స్వామ్యానికి ముప్పుచేటు

శ్రీ కృపలానీ ప్రభృతులు ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానం దేశంలో ప్రజా స్వామ్యానికి ముప్పు చేటని శ్రీ ఆర్ కె. ఖాదిల్కర్ కాంగ్రెస్ అన్నారు,

### స్వతంత్రపార్టీపై ఖాదిల్కర్ విమర్శ

సమాజంలోను, ప్రపంచంలోను నేడు సంభవిస్తున్న విప్లవాత్మక పరిణామాలను పరిహరించ జాలని కొన్ని వర్గాలు తీవ్రనిరాశా నిస్పృహాలతో నైరాయనీ జారికి కుల గురువు ఉప దేశకులు శ్రీ రాజగోపాలాచారి అనీ విచ్చిన్న కర ధోరణి అయిన సమాజ ప్రవృత్తి అనీ కాశ్మీర్‌కు అంతర్జాతీయ యాజమాన్యానికో లేక ఇండియా పాకిస్తాన్ సంయుక్త యాజమాన్యానికో ఉంటుందని శ్రీ రాజాజీ వాదమనీఅయనే అధికారంలోకి వస్తే పరిహారపు వివాదంలో శత్రువును సంతృప్తి పరచే నిమిత్తం మన భూభాగాలను ధారపోయడానికి అంగీకరించవచ్చు అనీ శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ మసానీ విమర్శలోని ఒక్కొక్క అంశాన్ని పేర్కొంటూ శ్రీ ఖాదిల్కర్ సమాధానం చెప్పారు. స్వతంత్రపార్టీ దృక్పథాలకు సరిపడే వ్యక్తిని నాయకుడుగా కాంగ్రెస్ ఎన్నుకోవాలన్నదే శ్రీ మసానీ వాదమని శ్రీ ఖాదిల్కర్ వివరించారు

"మన దేశీయాంగ విదేశాంగ విధానాలనే ఆయన సవాలుచేస్తున్నారు. అందు చేత లాంఛనప్రాయమైన ఓటింగ్ దినిపై సరిపోదు. ప్రభుత్వ మౌలిక విధానాలలోను, గత 15 సంవత్సరాలుగా జాతిని నడిపించిన నాయకత్వంలోను సభ యావత్తూ విశ్వాసాన్ని ప్రకటించాలి" అని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

ప్రస్తుత నాయకత్వం, విధానాలు సరిఅయినవే అనడానికి మన అభివృద్ధి పథకాలకు, ఇటీవల చైనీస్ దాడిజరిపినప్పుడు మనకులభించిన అపార ఆర్థిక, సైనిక సహాయమే కారణమని ఆయన వాదించారు.

అణ్వస్త్రపరీక్షలు నిషేధించాలని ఐక్యరాజ్యసమితిలో తొలిసారిగా కోరినది ఇండియాయే అని ఆయన అన్నారు

వి. ఒ. ఎ. ఒప్పందాన్ని సంయుక్త వైమానిక విన్యాసాల ఒప్పందాన్ని వాటివట్ల ప్రభుత్వ వైఖరిని ఆయన సమర్థించారు.

యుద్ధరంగంలో స్వల్పంగా వెనుకంజ వేసిన ఉదంతాలు పరాజయాలు కావనీ, చైనీస్ చేతుల్లో ఇండియా ఓటమిని ఎదురించే భారీఖర్చుతో ప్రచారం చేయడం ద్వారా దేశంలో ఓటమి, నిస్పృహ నిస్పృహ భావాలను వ్యాప్తిచేయాలన్న దే ఈ తీర్మానం ప్రతిపాదించిన వారి ఉద్దేశ్యమని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## సరిహద్దు వివాదం సైనిక బలం ద్వారా పరిష్కారం కాబోదు

సరిహద్దు వివాదం సైనిక బలంద్వారా మాత్రమే పరిష్కారం కాబోదనీ దౌత్య రంగానికి కూడా సమాన ప్రాధాన్యం ఉన్నదని, అది రక్షణలో భాగమే అనీ చైనా చిట్ట చివరకు తన పట్టు పిడి చర్యలకు కాక తప్పదనీ శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## రక్షణ వ్యయంవల్ల ధరల పెరుగుదల అనివార్యం

దేశరక్షణ వ్యయం ఒక్కసారిగా పెరగడంతో 800 కోట్ల రూపాయలు సమకూర్చు కోవలసి వచ్చిందని. అందువల్ల ఆర్థిక వ్యవస్థలో ఒడుదుడుకులు తప్పవని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## మితవాద ధోరణులవైపు ప్రభుత్వం మొగ్గు

ప్రభుత్వం మితవాద ధోరణులవైపు మొగ్గు చూపుతున్నందున ప్రస్తుత మంత్రి వర్గంలో తమ పార్టీకి విశ్వాసం లేదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

ప్రభుత్వ విధానాలనుమరింతగా మితవాద పోకడలలోకి దిగజార్చాలని యత్నిస్తున్నందువల్లనే ప్రస్తుత నిశ్వాస రాహిత్య తీర్మానాన్ని తమ పార్టీ బలపరచడం లేదని శ్రీ గోపాలన్ వివరించారు.

వి. బి. ఎ. వైమానిక విన్యాసాల ఒప్పందాల నిశితంగా విమర్శిస్తూ, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ, వ్యవసాయమంత్రి శ్రీ పాటిల్ ప్రభుత్వ మితవాద ధోరణులకు బాధ్యులని, వారిరువురు వెంటనే పదవుల నుండి వైదొలగాలని శ్రీ గోపాలన్ అన్నారు. నిర్బంధ పొదుపు పథకం బంగారం కంట్రోలు విధానాల విధానాలకు నిశితంగా విమర్శించారు.

జి, యమ్. కె. సభ్యుడు శ్రీ మనోహరన్, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్ మొరార్కొ శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

# 'విదేశ సహాయంలో కోత హానికరం'

## అమెరికా పార్లమెంటుకు రస్క్, మక్‌నమారాల హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 20 (రాయిటర్)

లోకారో ఉక్కు కర్మాగారం వంటి ప్రాజెక్టులకు అమెరికా సహాయంపై ఆంక్షలు విధించడానికి వీలుగా విదేశ సహాయ బిల్లు సవరణకు యత్నించాలని అమెరికా పార్లమెంటరీ రిపబ్లికన్ పార్టీ విధాన నిర్ణాయక కమిటీ నిర్ణయించింది.

కెన్నెడీ ప్రతిపాదించిన విదేశ సహాయక బిల్లుపై అమెరికా పార్లమెంటు నేడు చర్చ జరుపుతుంది.

విదేశ సహాయ కార్యక్రమాన్ని ఇంకా తగ్గించే పక్షంలో అమెరికారక్షణ స్వేచ్ఛా ప్రపంచ భద్రతా కార్యక్రమానికి తీవ్రంగా భంగం వాటిల్లుతుందని అమెరికా పార్లమెంటుకు విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్, రక్షణ మంత్రి మక్‌నమారా నిన్న హెచ్చరించారు.

రస్క్, మక్‌నమారా ఉభయులూ సంతకాలు చేసి పార్లమెంటు సభ్యులు యావన్మందికీ లేఖలు వ్రాసారు. ఈ సంవత్సరం విదేశాలకు 41 కోట్ల డాలర్ల సహాయం అందజేయాలనే బిల్లుపై చర్చ జరగనున్న తరుణంలో పార్లమెంటు సభ్యులకు ఈ లేఖ వ్రాయడం జరిగింది.

ఈ కార్యక్రమానికై గత జనవరిలో కెన్నెడీ అభ్యర్థించిన మొత్తంలో 85 కోట్ల డాలర్లు తగ్గించడం జరిగినదని వారు పేర్కొన్నారు.

అమెరికా విదేశాంగ విధానంలో ఈ వైమానిక విన్యాసాల ఒప్పందాన్ని వాటివట్ల ప్రభుత్వ వైఖరిని ఆయన సమర్థించారు.

యుద్ధరంగంలో స్వల్పంగా వెనుకంజ వేసిన ఉదంతాలు పరాజయాలు కావనీ, చైనీస్ చేతుల్లో ఇండియా ఓటమిని ఎదురించే భారీఖర్చుతో ప్రచారం చేయడం ద్వారా దేశంలో ఓటమి, నిస్పృహ నిస్పృహ భావాలను వ్యాప్తిచేయాలన్న దే ఈ తీర్మానం ప్రతిపాదించిన వారి ఉద్దేశ్యమని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## సరిహద్దు వివాదం సైనిక బలం ద్వారా పరిష్కారం కాబోదు

సరిహద్దు వివాదం సైనిక బలంద్వారా మాత్రమే పరిష్కారం కాబోదనీ దౌత్య రంగానికి కూడా సమాన ప్రాధాన్యం ఉన్నదని, అది రక్షణలో భాగమే అనీ చైనా చిట్ట చివరకు తన పట్టు పిడి చర్యలకు కాక తప్పదనీ శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## రక్షణ వ్యయంవల్ల ధరల పెరుగుదల అనివార్యం

దేశరక్షణ వ్యయం ఒక్కసారిగా పెరగడంతో 800 కోట్ల రూపాయలు సమకూర్చు కోవలసి వచ్చిందని. అందువల్ల ఆర్థిక వ్యవస్థలో ఒడుదుడుకులు తప్పవని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## మితవాద ధోరణులవైపు ప్రభుత్వం మొగ్గు

ప్రభుత్వం మితవాద ధోరణులవైపు మొగ్గు చూపుతున్నందున ప్రస్తుత మంత్రి వర్గంలో తమ పార్టీకి విశ్వాసం లేదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

ప్రభుత్వ విధానాలనుమరింతగా మితవాద పోకడలలోకి దిగజార్చాలని యత్నిస్తున్నందువల్లనే ప్రస్తుత నిశ్వాస రాహిత్య తీర్మానాన్ని తమ పార్టీ బలపరచడం లేదని శ్రీ గోపాలన్ వివరించారు.

వి. బి. ఎ. వైమానిక విన్యాసాల ఒప్పందాల నిశితంగా విమర్శిస్తూ, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ, వ్యవసాయమంత్రి శ్రీ పాటిల్ ప్రభుత్వ మితవాద ధోరణులకు బాధ్యులని, వారిరువురు వెంటనే పదవుల నుండి వైదొలగాలని శ్రీ గోపాలన్ అన్నారు. నిర్బంధ పొదుపు పథకం బంగారం కంట్రోలు విధానాల విధానాలకు నిశితంగా విమర్శించారు.

జి, యమ్. కె. సభ్యుడు శ్రీ మనోహరన్, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్ మొరార్కొ శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

వైమానిక విన్యాసాల ఒప్పందాన్ని వాటివట్ల ప్రభుత్వ వైఖరిని ఆయన సమర్థించారు.

యుద్ధరంగంలో స్వల్పంగా వెనుకంజ వేసిన ఉదంతాలు పరాజయాలు కావనీ, చైనీస్ చేతుల్లో ఇండియా ఓటమిని ఎదురించే భారీఖర్చుతో ప్రచారం చేయడం ద్వారా దేశంలో ఓటమి, నిస్పృహ నిస్పృహ భావాలను వ్యాప్తిచేయాలన్న దే ఈ తీర్మానం ప్రతిపాదించిన వారి ఉద్దేశ్యమని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## సరిహద్దు వివాదం సైనిక బలం ద్వారా పరిష్కారం కాబోదు

సరిహద్దు వివాదం సైనిక బలంద్వారా మాత్రమే పరిష్కారం కాబోదనీ దౌత్య రంగానికి కూడా సమాన ప్రాధాన్యం ఉన్నదని, అది రక్షణలో భాగమే అనీ చైనా చిట్ట చివరకు తన పట్టు పిడి చర్యలకు కాక తప్పదనీ శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## రక్షణ వ్యయంవల్ల ధరల పెరుగుదల అనివార్యం

దేశరక్షణ వ్యయం ఒక్కసారిగా పెరగడంతో 800 కోట్ల రూపాయలు సమకూర్చు కోవలసి వచ్చిందని. అందువల్ల ఆర్థిక వ్యవస్థలో ఒడుదుడుకులు తప్పవని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

## మితవాద ధోరణులవైపు ప్రభుత్వం మొగ్గు

ప్రభుత్వం మితవాద ధోరణులవైపు మొగ్గు చూపుతున్నందున ప్రస్తుత మంత్రి వర్గంలో తమ పార్టీకి విశ్వాసం లేదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

ప్రభుత్వ విధానాలనుమరింతగా మితవాద పోకడలలోకి దిగజార్చాలని యత్నిస్తున్నందువల్లనే ప్రస్తుత నిశ్వాస రాహిత్య తీర్మానాన్ని తమ పార్టీ బలపరచడం లేదని శ్రీ గోపాలన్ వివరించారు.

వి. బి. ఎ